




# 9-1
# కొణ్డపెణ్డీర్


9-1
కొణ్డపెణ్డీర్




## 9-1 KONDAPENDEER








## DASOHAM


తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం



PIC'S CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

**THIRUVAIMOZHI 9-1**
**KONDAPENDEER**

**AVATHARIKA**
**PASURAM 1.**






**9-1**
**AVATHARIKA**









**9-1-1**











ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

*1. కొణ్ణ పెణ్డీర్ మక్కళ్ ఉర్రార్। శుర్రత్తవర్ పిఱరుమ్।
కణ్ణదోడు పట్టదల్లాల్। కాదల్ మర్రు యాదుమ్ ఇల్లై।
ఎణ్దిశైయుమ్ కీழுమ్ మేలుమ్। ముర్రవుమ్ ఉణ్డపిరాన్।
తొణ్డరోమాయ్ (1) ఉయ్యలల్లాల్। ఇల్లైకణ్డీర్ తుణైయే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

మనలను రక్షించేవారెవరు?!!తల్లిదండ్రులా?భార్యాబిడ్డలా?
తోడబుట్టినవారా?
పరాత్పరుడు మనలను రక్షించాలంటే....
మనం ఏం చెయ్యాలి?! ఏం చెయ్యకూడదు?!!

తి.మొ.(9-1) కొణ్ణపెణ్డీర్ అవతారిక: "ఈ తి.మొ.లో ఔపాధిక బంధువులైన భార్యాపుత్రాదులను వదలి మనకు ప్రాప్య-ప్రాపకాలు, నిరుపాధిక సకల విధ బంధువు అయిన శ్రీమన్నారాయణుని ఆశ్రయించమని చేతనులకు ఉపదేశం చేస్తూ, ఉత్తర మధురలోని శ్రీకృష్ణస్వామికి మఙ్గళాశాసనం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు."
తి.మొ.(9-1-1) పాశురంలో "స్వీకరించిన భార్యాబిడ్డలు, బంధువులు, జ్ఞాతులు, మిగిలినవారు చూసినప్పుడే ప్రేమిస్తారు తప్ప మరొకప్పుడు ఏమాత్రము ప్రేమ కలిగి ఉండరు; ఎనిమిది దిక్కులు, క్రింద, పైన (దశదిశలలో) ఉన్న అన్నింటినీ (ప్రళయసమయంలో) ఆరగించిన ఉపకారకుడైన సర్వేశ్వరునికి భక్తులమై ఉజ్జీవించుట తప్ప వేరొక సహాయము(రక్షకము) ఏమీ లేదు" అంటూ నిరుపాధిక బంధువైన శ్రియఃపతియే ఆపత్సఖుడు అని పరోపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

THIRUVAIMOZHI 9-1
KONDAPENDEER

PASURAM 2






9-1-2







జలగ





2. తుణ్ణైయుమ్ శార్వుమాగువార్ పోల్। శుట్రత్తవర్ పిఅరుమ్।
అణ్ణైయవన్ద ఆక్కముణ్డేల్। అట్టైకళ్ పోల్ శువైప్పర్।
కణ్ణై యొన్డాలే ఏழ్ మరముమ్ ఎయ్ద। ఎమ్ కార్ముగిలై।
పుణ్ణై యెన్ఱు ఉయ్యప్పోగిలల్లాల్।ఇల్లైకణ్డీర్ పొరుళే॥

తి.మొ.(9-1-2) పాశురంలో "(సుఖదుఃఖాలలో) సహాయభూతులు అనీ, (ఆపదలలో) రక్షకులు అనే వారి వలె ఉన్న జ్ఞాతులు, తక్కిన బంధువులు తమకేదైనా ప్రయోజనం ఉంటే జలగల వలె (ధనమును) పీల్చేస్తారు; ఒక్క బాణము చేత సప్తసాల వృక్షాలను ఛేదించిన నీలమేఘవర్ణుడే రక్షకుడని తలచి తరించాలే తప్ప వేరొక ప్రయోజనము లేదు" అంటూ ఆభాస బంధువులను వదలి పరమోదారుడైన పరాత్పరుని ఆశ్రయించమని హితోపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

9-9-2023

**THIRUVAIMOZHI 9-1**
**KONDAPENDEER**

# PASURAM 3,4






## 9-1-3

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



**ఆభాస బంధువులు**




3. పారుళ్ కై ఉణ్డాయ్ చ్చెల్లక్కాణిల్। పోర్రియెన్రేర్రెழுవర్।
ఇరుళ్ కొళ్ తున్బత్తిన్మై కాణిల్। ఎన్నే ఎన్బారుమిల్లై।
మరుళ్ కొళ్ శెయ్కై అశురర్ మఙ్గ। వడమదురై పిఱన్దాఱ్కు।
అరుళ్‌కొళ్ ఆళాయ్ ②ఉయ్యలల్లాల్। ఇల్లైకణ్డీర్ అరణే॥







## 9-1-4






**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



తక్కువ కష్టంతో ఎక్కువ ఫలితం వచ్చే పని ఏమిటి?!!

తి.మొ.(9-1-3) పాశురంలో "చేతిలో ధనముండి జరుగుబాటు అవుతూ ఉంటే నీవు క్షేమంగా ఉండాలని కొనియాడి (ఇచ్చినదానిని) తీసుకుపోతారు, (ఒకవేళ) అజ్ఞానాన్ని, దుఃఖాన్ని కలిగించే దారిద్ర్యాన్ని చూస్తే అయ్యో! అనేవారు కూడా ఉండరు; భ్రమింప చేసే చేష్టలు చేసే అసురులు నశించే విధంగా ఉత్తర మధురలో అవతరించిన శ్రీకృష్ణపరమాత్మ అనుగ్రహాన్ని పొంది ఉజ్జీవించుట తప్ప మరొక రక్షకము లేదు సుమా!" అంటూ ఆభాస బంధువులను విడచి ఆపద్బాంధవుడైన కణ్ణపిరాన్ ను ఆశ్రయించమని హితోపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-1-4) పాశురంలో "ఆపద సమయంలో (డబ్బులు లేనప్పుడు) ఆదుకుంటారని పలుమార్లు ఆలోచించి ( లోకులకు ఏవేవో ఇచ్చి) దరికి చేర్చుకుంటే వారు అప్పు తిరిగి తీసుకొను వారివలె (సమయానికి సహాయపడక) నీచులయి ఉంటారు, ఇక చనిపోయినా అంతే! (అటువంటి వారిని గురించి) వర్ణించి ఏమి ప్రయోజనము!? ఉత్తర మధురలో జన్మించిన వాడైన శ్రీకృష్ణపరమాత్మ దివ్యమైన కళ్యాణగుణములను రక్షకములని అనుసంధించి ఉజ్జీవించుట తప్ప మరొక ఉపాయం లేదు సుమా!" అంటూ ఈ స్వార్థపరులైన లోకులను వదలి నిర్హేతుక కృపతో మన మధ్య అవతరించిన ఆపత్సఖుడైన కృష్ణయ్యను ఆశ్రయించమని హితవు పలుకుతున్నారు ఆళ్వార్లు.


4. అరణమావర్ అర్రకాలైక్కు। ఎన్రెన్రు అమైక్కప్పట్టార్।
ఇరణమ్ కొణ్డ తేప్పరావర్। ఇన్రియిట్టాలుమ్ అహదే।
వరుణిత్తెన్నే। వడమదురై ప్పిఱన్దవన్ వణ్ పుకழே।
శరణెన్రు ఉయ③య్పోగలల్లాల్। ఇల్లై కణ్డీర్ శదిరే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**10-9-2023**

# THIRUVAIMOZHI 9-1 KONDAPENDEER

# PASURAM 5,6





## స్త్రీ లోలుత్వాది విషయ వాసనలు






5. శదిరమెన్ఱు తమ్మై త్తామే। శమ్మదిత్తు ఇన్ మొழிయార్।
మదుర పోకమ్ తుర్ఱవరే। వైగి మఱ్ఱొన్ఱువర్।
అదిర్‌కొళ్ శెయ్‌కై అశురర్ మజ్గ। వడమదురై ప్పిఱన్దాఱ్కు।
ఎదిర్‌కొళ్ ఆళాయ్ ఉయ్యలల్లాల్। ఇల్లై కణ్ణీర్ ఇన్బమే॥

## 11-9-2023

"కృష్ణా!" అంటే ఏమి లభిస్తుంది?!
జూదము, చదరంగం కంటే గొప్ప వ్యసనం ఏది?
సమాశ్రయణాలు అంటే ఏమిటి?

తి.మొ.(9-1-5) పాశురంలో "మంచి చాతుర్యము కలవారము అని తమను తామే భావించుకుని, మధుర భాషిణులైన స్త్రీలతో కూడి సుఖకరమైన సంభోగాదులను అనుభవించిన వారే, కొంతకాలము గడిచాక మరొక (అవమానకరమైన తిరస్కార) స్థితిని పొందుతారు; లోకమంతా కంపించే విధంగా దుశ్చర్యలు చేసే రాక్షసులను నశింపచేసే విధంగా ఉత్తర మధురలో అవతరించిన శ్రీకృష్ణపరమాత్మకు ఆభిముఖ్యము కల దాసులై ఉజ్జీవించడం కంటే వేరే సుఖము లేదు" అంటూ స్త్రీలోలుత్వాది విషయవాసనల పట్ల రుచిని వదలి ఎప్పుడూ ఏకరూపంగా ప్రేమించే కణ్ణన్ ని ఆశ్రయించి సుఖించమని ఉపదేశిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-1-6) పాశురంలో "(వేరే) సుఖము లేదు సుమా! అయ్యో! (నిరతిశయ ఆనన్దరూపమైన భగవత్స్వరూపాన్ని) ఉన్నదానిని తలంచకుండా పూర్వులెందరో నశించారు; పురాతన దివ్యక్షేత్రమైన ఉత్తరమధురలో జన్మించిన శ్రీకృష్ణపరమాత్మ కల్యాణగుణములను అనుసంధించి ఉజ్జీవించడం తప్ప సంగ్రహంగా చెప్పాలంటే మరేదీ లేదు" అంటూ అపురూపమైన మానవ జన్మను వృధాగా అంతం చేసుకోకుండా ఆశ్రితరక్షకుడైన కృష్ణయ్యని ఆశ్రయించమని చేతనులకు హితవు చెబుతున్నారు ఆళ్వార్లు.

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**




6. ఇల్లై కణ్ణీర్ ఇన్బమ్ అన్దో। ఉళ్ళదు నినైయాదే।
తొల్లైయార్ గళ్ ఎత్తనైవర్। తోన్ఱి ఇఱన్దొళిన్దార్।
మల్లై మూతూర్। వడమదురై ప్పిఱన్దవన్ వణ్ పుగళే।
శొల్లి ఉయ్యప్పోగలల్లాల్। మఱ్ఱొన్ఱిల్లై శురుక్కే॥


**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 9-1**
**KONDAPENDEER**

# PASURAM 7,8











## 9-1-7

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



7. మర్రొన్రిల్లై శురుఙ్గ చ్చొన్నోమ్। మావిలత్తెప్పుయిర్కట్కుమ్।
శత్రవేణ్డా శిన్దిప్పే అమైయుమ్। కణ్డీర్ కళన్దో॥
కుత్రమన్రు ఎజ్గల్ పెత్రత్తాయన్। వడమదురై ప్పిఅన్దాన్।
కుత్రమిల్ శీర్కత్రు వైగల్। వాళ్ దల్ కణ్డీర్ కుణమే॥

## 11-9-2023

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

తి.మొ.(9-1-7) పాశురంలో "ఈ విశాలమైన భూమి మీద ఉన్న సకలప్రాణులకు వేరొక ఉపాయము లేదు, సంగ్రహంగా చెబుతున్నాము, (స్వప్రయత్నాదులతో) కష్టపడనవసరం లేదు, (మనసులో) తలచినా చాలు, అయ్యో! ఇది(శరణాగతి) జగత్ప్రసిద్ధము! దోషమేమీ లేనిది; మాకు భవ్యుడైన గోపాలుడు, ఉత్తర మధురలో అవతరించిన శ్రీకృష్ణపరమాత్మ యొక్క దోషరహిత కల్యాణగుణములను అభ్యసించి, ప్రతినిత్యము సుఖంగా ఉండడమే తగిన పని (స్వరూపానురూపమైనది)" అంటూ శ్రీకృష్ణ సమాశ్రయణము సుకరమైనది, భోగ్యమైనది, అదే ప్రాప్తమైనది అని అనుగ్రహిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-1-8) పాశురంలో "(భగవద్గుణానువంలో గడుపుతూ) సుఖంగా ఉండడమే తగినది సుమా! ఆశ్చర్యభూతుడైన స్వామి శ్రీపాదపద్మములను స్తుతిస్తూ కాలం గడపాలనే అధ్యవసాయం కలవారు, (స్వార్థం అనే) హీనత లేనివారు అయిన అనన్యప్రయోజనులకు.. ఉజ్జీవన హేతువైన ఉత్తర మధురలో అవతరించిన శ్రీకృష్ణపరమాత్మ యొక్క కల్యాణగుణముల అనుసంధానమే ఆలంబనగా జీవించడం కంటే మించినది ఏదీ(పురుషార్థము) లేదు" అంటూ స్పష్టం చేస్తున్నారు ఆళ్వార్లు.




8. వాళ్ దల్ కణ్డీర్ కుణమిదు అన్దో। మాయవన్ అడిపరవి।
పోళ్దుపోగ ఉళ్ళకిల్కుమ్। పున్మై యిలాదవర్కు।
వాళ్ తుణైయా। వడమదురై ప్పిఅన్దవన్ వణ్పుగళే।
వీళ్ తుణైయా పోమిదనిల్। యాదుమిల్లై మిక్కదే॥

**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# PASURAM 9,10




9. యాదుమిల్లై మిక్కదనిల్। ఎన్రెన్రు అదు కరుది।
కాదు శెయ్‌వాన్ కూదై శెయ్‌దు। కడై ముళ్లై వాళ్‌క్కైయుమ్ పోమ్।
మా దుగిలిన్ కొడిక్కొళ్ మాడ। వడమదురై ప్పిఱన్ద।
తాదుశేర్ తోళ్ కణ్ణనల్లాల్। ఇల్లై కణ్డీర్ శరణే॥ 3789




10. కణ్ణనల్లాల్ ఇల్లై కణ్డీర్। శరణదు నిఱ్కవన్దు।
మణ్ణిన్ పారమ్ నీక్కుదఱ్కే। వడమదురై ప్పిఱన్దాన్।
తిణ్ణమా నుమ్ ఉడైమై ఉణ్డేల్। అవనడి శేర్‌త్తుయ్ మినో।
ఎణ్ణవేణ్డా నుమ్మతాదుమ్। అవనన్రి మర్రిల్లైయే॥

## 12-9-2023


### తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**


"సర్వమ్ శ్రీకృష్ణార్పణమస్తు" అని ఎందుకు అనాలి!?
ఎందుకు కృష్ణయ్యనే ఆశ్రయించాలి?

తి.మొ.(9-1-9) పాశురంలో "(అన్యదేవతారాధన లేదా కైవల్యము) అంతకంటే మేలైనది లేదు అని పలుమార్లు దానినే తలచి (దానిని పొందితే) చెవికి దిద్దు పెట్టుకునే రంధ్రాన్ని పెద్దది చెయ్యాలని ప్రయత్నించి దానిని తెంపుకున్న విధంగా... అల్పమైన పాత సంపద కూడా పోతుంది; (అలా కాకుండా) గొప్ప వస్త్రములతో కూడిన ధ్వజములు కల భవనములతో ఉన్న మధురానగరంలో అవతరించిన మాలాలంకృత భుజసౌందర్య విలాసితుడైన శ్రీకృష్ణపరమాత్మ తప్ప వేరే రక్షకము లేదు సుమా!" అంటూ ఉపదేశిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-1-10) పాశురంలో "శ్రీకృష్ణపరమాత్మ తప్ప వేరే రక్షకులు లేరు అనే మాట ఋజువు చేయడానికి, భూభారము పోగొట్టుటకు వచ్చి ఉత్తరమధురలో అవతరించాడు; స్థిరమైన సంపద మీకున్నట్లయితే వాని శ్రీపాదపద్మముల చెంత సమర్పించి ఉజ్జీవించండి, సందేహించవద్దు, మీ సమస్త వస్తువులు ఆ శ్రియఃపతివే తప్ప మీదంటూ ఏ వస్తువూ లేదు" అంటూ మన సర్వస్వాన్ని కృష్ణయ్యకి సమర్పించి ఉజ్జీవించమని హితవు చెబుతున్నారు ఆళ్వార్లు.

# PASURAM 11










9-1-11

*11. ఆదుమిల్లై మర్రు అవనిల్। ఎన్దదువే తుణిన్దు।
తాదుశేర్ తోళ్ కణ్ణనై। కురుకూర్ చ్చడకోపన్ శొన్న।
తీదు ఇలాద ఒణ్ తమిళ్ కళ్। యివై ఆయిరత్తుళ్ ఇప్పత్తుమ్।
ఓదవల్ల పిరాక్కళ్। నమ్మై ఆళుడైయార్గళ్ పణ్డే॥ 3791


తి.మొ.(9-1-11) పాశురంలో "ఆ శ్రియఃపతి కంటే వేరు రక్షకము ఏదీ లేదనే విషయాన్ని విశ్వసించి, (తిరువాయ్ మొళ్లి పాశురముల) మాలాలంకృతమైన భుజములు కల శ్రీకృష్ణపరమాత్మ విషయమై తిరుకురుకాపురీ ధీశులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన నిర్దోషమైన అందమైన ద్రవిడభాషారూపమైన వెయ్యిపాశురాలలో ఈ పది పాశురాలు అధ్యయనము చేయదగిన ఉపకారకులు మనలను ముందే దాసులుగా కలవారు ద(పరమ ప్రాప్యులు)" అంటూ ఈ తి మొ. సేవించినవారు తమకు స్వాములనీ, ప్రియమైనవారని ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అందించిన పద్మజ గారికి
దాసోహం

**12-9-2023**



**PICS CREDIT**
**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**




9-2
పణ్డైనాళాలే

9-2
పణ్డైనాళాలే



# BOMMALA NALAYIRAM



## 9-2 PANDAINALALE







## DASOHAM



తాత్పర్యం
అందించిన పద్మజ
గారికి దాసోహం

PIC'S CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

## THIRUVAIMOZHI 9-2 PANDAINALALE

## AVATHARIKA PASURAM 1,2




9-2-
AVATHARIKA





13-9-2023

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం







# 9-2-1

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



*1. పణ్డైనాళాలే నిన్ తిరు అరుళుమ్। పఙ్గయత్తాళ్ తిరు అరుళుమ్
కొణ్డు। నిన్ కోయిల్ శీయ్త్తుప్ పల్ పడికాల్ కుడికుడివழி వన్దు ఆట్చెయ్యుమ్।
తొణ్డరోర్క్కరుళి చ్చోదివాయ్ తిఱన్దు। ఉన్ తామరైక్కణ్గళాల్ నోక్కాయ్।
తెణ్ తిరై పొరునల్ తణ్ పణై శూழ்న్ద। తిరుప్పుళిఙ్గుడి క్కిడన్దానే॥ 3792










ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 9-2-2

2. కుడిక్కిడన్దాక్కమ్ శెయ్దు। నిన్ తీర్త్త అడిమైక్కుర్ట్రేవల్ శెయ్దు। ఉన్ పొన్
అడిక్కడవాదే వழி వరుకిన్ఱ। అడియరోర్క్కరుళి। నీ ఒరునాళ్
పడిక్కళవాక నిమిర్త్త। నిన్ పాదపఙ్గయమే తలైక్కణియాయ్।
కొడిక్కొళ్ పొన్ మదిళ్ శూழ் కుళిర్ వయల్ శోలై। తిరుప్పుళిఙ్గుడిక్కిడన్దానే॥ 3793

**THIRUVAIMOZHI 9-2 PANDAINALALE**

# PASURAM 3,4










**9-2-3**

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

3. కిడన్దనాళ్ కిడన్దాయ్ ఎత్తనైకాలమ్ కిడత్తి ఉన్ తిరువుడమ్బు అశైయ। తొడర్న్దు కుత్తేవల్ శెయ్దు తొల్ అడిమై వழி వరుమ్ తొణ్డరోర్క్కరుళి। తడఙ్గొళ్ తామరైక్కణ్ విళిత్తు నీ ఎళున్దు ఉన్ తామరైమఙ్గైయుమ్ నీయుమ్। ఇడఙ్గొళ్ మూవులగుమ్ తొళ ఇరున్దరుళాయ్ తిరుప్పుళిఙ్గుడిక్ కిడన్దానే॥3794









**9-2-4** KIDANDHA ERUNDHA NINRA


భోగ్యపాక త్వర


అనన్య గతిత్వం

**9-2-4**

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



4. పులిఙ్గుడి క్కిడన్దు వరకుణమఙ్గైయిరున్దు। వైకున్దత్తుళ్ నిన్ఱు।
తెళిన్ద ఎన్ శిన్దైయగమ్ కళ్రియాదే। ఎన్నై ఆళ్వాయ్ ఎనక్కు అరుళి।
నళిర్న్ద శీర్ ఉలగమూన్ఱుడన్ వియప్ప। నాఙ్గళ్ కూత్తాడినిన్ఱు ఆర్ప్ప।
పళిఙ్గు నీర్ ముకిలిన్ పవళమ్ పోల్ కనివాయ్ శివప్ప। నీకాణవారాయే॥379

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

**16-9-2023**



# THIRUVAIMOZHI 9-2 PANDAINALALE

# PASURAM 5,6,7






GAJENDRA MOKSHAM







9-2-5

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

5. పవళమ్బోల్ కనివాయ్ శివప్ప నీ కాణ వన్దు నిన్ పల్నిలా ముత్తమ్
తవழ్కదిర్ ముఱువల్ శెయ్దు నిన్ తిరుక్కణ్ తామరై తయఙ్గ నిన్ఱరుళాయ్
పవళనన్ పడర్క్కీழ் శఙ్గుఱై పొరునల్ తణ్ తిరుప్పుళిఙ్గుడిక్కిడన్దాయ్
కవళ మా కళిత్తినిడర్ కెడత్ తడత్తుక్ కాయ్శినప్పఱవై ఊర్న్దానే 3796






9-2-6

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR






6. కాయ్ శినప్పఱవై ఊర్న్దు పొన్మలైయిన్ మీమిశై కార్ ముగిల్ పోల్
మా శిన మాలి మాలిమాన్ ఎన్ఱు అఙ్గవర్ పడక్కనన్ఱు మున్నిన్ఱ
కాయ్ శిన వేన్దే కదిర్ ముడియానే కలివయల్ తిరుప్పుళిఙ్గుడియాయ్
కాయ్ శిన ఆழి శఙ్గు వాళ్ విల్ తణ్డేన్ది ఎమ్ ఇడర్ కడివానే 3797

17-9-2023

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం





9-2-7

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





7. ఎమ్ఇడర్ కడిన్దు ఇఙ్గెన్నై అల్లాప్పే ఇమై యవర్ తమక్కుమ్ అఙ్గు అన్నైయాయ్
శెమ్ మడల్ మలరుమ్ తామరైప్పొయ్గై తణ్ తిరుప్పుళిఙ్గుడి క్కిడన్దాయ్
నమ్ముడై అడియర్ కవ్వై కణ్డు ఉగన్దు నామ్ కళిత్తు ఉళ నలమ్ కూఱ
ఇమ్మడ ఉలగర్ కాణ నీ ఒరునాళ్ ఇరున్దిడాయ్ ఎఙ్గళ్ కణ్ముగప్పే 3798

THIRUVAIMOZHI 9-2
PANDAINALALE

# PASURAM 8,9




8. ఎజ్గల్ కణ్ ముకప్పే ఉలగర్ కళ్లామ్। ఇణై అడితొళుదు ఎళున్దు ఇఱైఞ్జి।
తజ్గల్ అన్బు ఆర త్తమదు శొల్ వలత్తాల్। తలైత్తలై చ్చిఱప్ప పూశిప్ప।
తిజ్గళ్ శేర్ మాడ త్తిరుప్పులిజ్గుడియాయ్। తిరువైకున్దత్తుళ్ళాయ్ దేవా।
ఇజ్గణ్ మాఞాలత్తు ఇదనుళుమొరునాళ్। ఇరున్దిడాయ్ వీఱ్ఱిడమ్ కొణ్డే॥ 3799

'వేప్పుడు' అంటే అర్థం ఏమిటి?
అందమైన చంద్రుడు విశ్రాంతి తీసుకునేంత ఎత్తైన భవనాలు ఉన్న దివ్యక్షేత్రం ఏది?
ఆ వైకుంఠములో స్వామి కూర్చుని ఉంటాడు, ఈ వైకుంఠంలో స్వామి నిల్చుని ఉంటాడు!!!

తి.మొ.(9-2-8) పాశురంలో "చంద్రుడు సంచరించే విధంగా (ఎత్తైన) మేడలు కల తిరుప్పులింగుడిలో వసించువాడా! శ్రీవైకుంఠమునందు వేంచేసి ఉన్నవాడా! గొప్ప తేజస్సు కలవాడా! మా కనుల ముందే లోకులందరూ నీ శ్రీపాదపద్మద్వయము సేవించి ఉత్సాహించి నమస్కరి తమ యొక్క ప్రీతి వ్యక్తపరిచేలా తమ భక్తి తగిన విధంగా కీర్తించి, మేము ముందు అంటే మేము ముందు అంటూ ఆశ్రయించే విధంగా... విశాలమైన గొప్పదైన ఇదే భూమి మీద ఈ తిరుప్పులింగుడియందే తన మహిమ ప్రకాశించే విధంగా ఒకరోజు వేంచేసి సేవ సాయించు" అంటూ ప్రార్థిస్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(9-2-9) పాశురంలో "బురదలో లేత వయస్సున్న వేయటం ఎర్రతామరపువ్వు చేల మధ్య ఉక్కిపడేలా, అందమైన కొలనులు కల తిరుప్పులింగుడియందు వేంచేసి ఉన్నవాడా! రాక్షస వంశమును సమూలంగా నశింప చేసే వారికి మృత్యువైనవాడా! క్రూరమైన పనులు చేసే ఆయుధములను ధరించే సమర్థుడా! దాసులమైన మేము నిత్యము ఎడతెగకుండా మంగళాశాసనము చేసి మా రెండు కళ్ళు చల్లబడే విధంగా సర్వోన్నతమైన పుష్పసదృశ సుకుమారమైన నీ దివ్యతిరుమేనిని పానము చేసే విధంగా (అనుభవించేలా) విశాలమైన గొప్పదైన (నీ మహిమనెరుగని లోకులున్న) భూలోకమందు ఈ తిరుప్పులింగుడి దివ్యక్షేత్రమందే నీ మహిమ ప్రకాశించేలా కొలువై కూర్చుని వేంచేయుమయ్యా" అంటూ అర్థిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

21-9-2023




9-2-9





తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



9. వీఱ్ఱిడమ్ కొణ్డు వియన్ కొళ్ మాఞాలత్తు। ఇదను ళుమిరున్దిడాయ్। అడియోమ్
పోఱ్ఱి ఓవాదే కణ్ణిణై కుళిర। పుదుమలర్ ఆగత్తై ప్పరుగ।
శేఱ్ఱు తామరై శెన్నెల్ ఊడు మలరుమ్। శెల్వ నీళ్ తిరుప్పులిజ్గుడియాయ్।
కూఱ్ఱమాయ్ అశురర్ కులం ముదల్ అరిన్ద। కొడువినై ప్పడైగళ్ వల్లానే॥ 3800

THIRUVAIMOZHI 9-2
PANDAINALALE

PASURAM 10,11








ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



9-2-10

SRIDEVI, BHUDEVI THAYARLU

10. కొడువినైప్పడైగళ్ వల్లైయాయ్। అమరర్ క్కిడర్కెడ అశురర్ కట్కిడర్ శెయ్।
కడువినై నఞ్జే ఎన్నుడై అముదే। కలివయల్ తిరుప్పుళింగుడియాయ్।
వడివిణై యిల్లా మలర్ మగళ్। మఱ్ఱైనిలమగళ్ పిడిక్కుమ్ మెల్ అడియై।
కొడువినైయేనుమ్ పిడిక్క నీ ఒరునాళ్। కూవుదల్ వరుదల్ శెయ్యాయే॥3801



22-9-2023

తాత్పర్యం అందించిన పద్మజ
గారికి దాసోహం






ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



9-2-11








ADIYEN NAMBURU SIRISHA RAMANUJ A DASI GUNTUR

*11. కూవుదల్ వరుదల్ శెయ్దిడాయెన్ఱు। కుఱై కడల్ కడైన్దవన్ తన్నై।
మేవి నన్గు అమర్న్ద వియన్ పునల్ పొరునల్। వழుదినాడన్ శడగోపన్।
నావియల్ పాడల్ [1] ఆయిరత్తుళ్ళుమ్। ఇవైయుమోర్ పత్తుమ్ వల్లార్ గళ్।
ఓవుదలిన్ఱి ఉలగమ్ మూన్ఱళన్దాన్। అడి ఇణై ఉళ్ళత్తు ఓర్వారే॥ 3802






9-3

ఓరాయిరమ్

9-3


ఓరాయిరమ్




# BOMMALA NALAYIRAM

# 9-3 ORAYIRAM






## దాసోహం



**తాత్పర్యం
అందించిన
పద్మజ గారికి
దాసోహం**



**PIC'S CREDIT
ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 9-3 ORAYIRAM**

# AVATHARIKA, PASURAM 1

స్వామి వేలపేర్ల కలవాడు, అయినా ఈ ఒక్క నామమే చాలు సమస్తలోకాలను రక్షిస్తుంది!! ఏమిటా నామం?

తి.మొ.(9-3) ఓరాయిరమ్ అవతారిక: గత తి.మొ.లో స్వామి నమ్మాళ్వార్లు శ్రియఃపతి యొక్క దర్శన స్పర్శనాదులను ప్రార్థించిన కారణంగా... శ్రీమన్నారాయణుడు, "మీరిలా ప్రార్థించనేల? నేనే మీతో ఉన్న సహజ సంబంధం (నిరుపాధిక సకలవిధ బంధువు) కారణంగా మీ సర్వ అపేక్షితములను (కోరికలను) తీరుస్తాను" అని తెలుపగా.... పరమాత్మ యొక్క సౌశీల్యగుణమును చూసి తృప్తులైన ఆళ్వార్లు "పరాత్పరుడు తన మహిమను, నా నైచ్యాన్ని చూడకుండా నన్నుగ్రహించాడే" అంటూ ఆ స్వామి యొక్క శీలగుణాన్ని ఈ తి.మొ.లో అనుసంధిస్తున్నారు.
తి.మొ.(9-3-1) పాశురంలో "ఓ మనసా! (శ్రియఃపతి యొక్క)ఒక్క తిరునామమే అనేక విధాలుగా అయి సప్త లోకములను రక్షించదగినది. అటువంటి తిరునామములను అనేకముగా కలవాడు, అద్వితీయమైన మహిమ కలవాడు, నల్లని(చల్లని) వర్షాకాల మేఘము వంటి దివ్యమైన తిరుమేని కలవాడు శ్రీమన్నారాయణుడు. ఆ స్వామియే మనకు ఉపకారకుడు" అంటూ తమ మనసుకు ఉపదేశించే నెపంతో మనకు అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

**9-3 AVATHARIKA**






**23-9-2023**








ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




*1. ఓరాయిరమాయ్। ఉలకేழளిక్కుమ్।
పేరాయిరమ్ కొణ్డదు। ఓర్పీడుడైయన్।
కారాయిన। కాళనన్ మేనియినన్।
నారాయణన్। నఙ్గళ్ పిరాన్ అవనే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI 9-3
ORAYIRAM

# PASURAM 2,3










9-3-2

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

2. అవనే అకల్ ఞాలమ్। పడైత్తు ఇడన్దాన్।
అవనే అహ్‌దుణ్డుమిళ్ న్దాన్। అళన్దాన్।
అవనే అవనుమ్। అవనుమ్ అవనుమ్।
అవనే మర్తెల్లాముమ్। అఱిన్దనమే॥

24-9-2023


9-3-3

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

3. అఱిన్దనవేద। అరుమ్ పొరుల్ నూల్‌గళ్।
అఱిన్దనకొళ్ గ। అరుం పొరుళాదల్।
అఱిన్దనరెల్లామ్। అరియైవణఙ్గి।
అఱిన్దనర్। నోయ్‌గళ్ అఱుక్కుమ్ మరున్దే॥




PALLANDU PALLANDU CHITTI

అసలు మనం ఏం తెలుసుకోవాలి??!!

తి.మొ.(9-3-2) పాశురంలో "ఆ సర్వేశ్వరుడే విశాలమైన భూమిని సృజించి, (ఆది వరాహంగా)విడదీసినవాడు; ఆ స్వామియే భూమిని (ప్రళయసమయంలో) ఆరగించి, (ప్రళయానంతరం) బయల్పరచి, (త్రివిక్రమావతారంలో) కొలిచినవాడు; ఆ శ్రీమన్నారాయణుడే బ్రహ్మరుద్రేంద్రాదులకు నిర్వాహకుడు; ఆ శ్రియఃపతియే మిగిలినవన్నీ అని తెలుసుకున్నాను" అంటూ నారాయణ శబ్దార్థాన్ని (వ్యాపకత్వాన్ని) విశదీకరిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-3-3) పాశురంలో "తెలుసుకొనుటకు అశక్యమైన అర్థము(శ్రియఃపతి)ను తెలుసుకున్నాయి వేదశాస్త్రములు; (పరాత్పరుడు) తెలుసుకొనుటకు దుర్లభమని తెలిసినా స్వీకరించాలి; తెలిసిన వారందరూ (పరాశర, వ్యాస, వాల్మీకాది ఋషులు) శ్రీహరికి నమస్కరించి, (సంసారమనే) దుఃఖానికి మందు (ఆ స్వామియే) అని తెలుసుకున్నారు" అంటూ ఆ సర్వేశ్వరుని గురించి తెలుసుకొనుట అశక్యమైనప్పటికీ తమకు పరిపూర్ణంగా  తెలియబరిచినందుకు తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.

THIRUVAIMOZHI 9-3
ORAYIRAM

# PASURAM 4,5








ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

## 9-3-4

## 24-9-2023

4. మరున్దే। నఙ్గళ్ పోగమకిழ్ చ్చిక్కొన్ఱు।
పెరుందేవర్ కుழாఙ్గళ్। పిదర్రుమ్పిరాన్।
కరుందేవన్ ఎమ్మాన్ కణ్ణన్। విణ్ణులగమ్।
తరుందేవనై। శోరేల్ కణ్డాయ్ మననే॥





## 9-3-5

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం

5. మననే ఉన్నై। వల్వినైయేన్ ఇరన్దు।
కననే శొల్లినేన్। ఇదు శోరేల్ కణ్డాయ్।
పునమేవియ। పూత్తణ్ తుழாయలఙ్గళ్।
ఇనమ్ ఏదుమిలానై। అడైవదుమే॥





PALLANDU PALLANDU
CHITTI

తి.మొ.(9-3-4) పాశురంలో "ఓ మనసా! మా భోగము యొక్క వృద్ధికి మంద్దైనవాడా అంటూ గొప్పవారైన నిత్యసూరి సమూహము పలవరించే ఉపకారకుడు, శ్యామలమైన తేజోమూర్తి, నా స్వామి, శ్రీకృష్ణపరమాత్మ, పరమపదమును ఇచ్చేవాడు అయిన ఆ దేవాధిదేవుని విడువకుమా!" అంటూ తమ మనసుకు నచ్చ చెపుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(9-3-5) పాశురంలో "ఓ మనసా! స్వస్థానమందు పెరుగుతున్న పువ్వులు కల చల్లని తులసిమాలికలను ధరించిన ఉపమాన రహితమైన ఆ శ్రీమన్నారాయణుని ఆశ్రయించవలెనని క్రూర పాపినైన నేను నిన్ను యాచించి దృఢంగా చెబుతున్నాను, దీనిని (ఈ మాటను) విడువకు సుమా!" అంటూ తాము ఒకొక్కసారి (నైచ్యానుసంధానంతో) వద్దని వారించినా, ఆ శ్రియఃపతిని వదలవద్దని తమ మనసుకు చెప్పే నెపంతో మనకు ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.

**THIRUVAIMOZHI 9-3**
**ORAYIRAM**

# PASURAM 6, 7 ,8





9-3-6






ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

మన పాపాలన్నీ పూర్తిగా పోగొట్టే గొప్పక్షేత్రం ఏది?
శరీరం పడిపోయాక వెళ్ళే పరమపదమే ఎందుకు?! ఈ శరీరంతోనే చేరుకోగలిగే దివ్యక్షేత్రముండగా!!!

తి.మొ.(9-3-6) పాశురంలో "కమలవాసిని అయిన శ్రీమహాలక్ష్మి తాయార్ల యొక్క అందమైన నిండైన భుజములను ఆలింగనం చేసుకున్నటువంటి; రాక్షసులను సంహరించుటకు క్రూరమైన ఉపాయములను ఆలోచించునటువంటి; సముద్రములో ఉన్న అమృతమును చిలికినటువంటి ఆ శ్రీమన్నారాయణునికే నా మనసు వశమై ఏకరీతిగా శిథిలమైపోతున్నది" అంటూ తమ ఉపదేశం ఫలించి తమ మనసు భగవద్విషయమునకు ఆకర్షితమైనది అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

6. అడైవదుం। అణి అర్ మలర్మఙ్గైతోళ్।
మిడై వదుం। అశురర్క్కు వెమ్ పోర్ గళే।
కడైవదుం। కడలుళ్ అముదమ్। ఎన్ మనమ్
ఉడై వదుమ్। అవఱ్కే ఒరుఙ్గాగవే॥

# 25-9-2023

9-3-7



ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

తాత్పర్యం
అందించిన
పద్మజ గారికి
దాసోహం

7. అగమ్‌శేర్। నరశిఙ్గమదాగి। ఓర్
అగమ్ వళ్ ఉగిరాల్। పిళన్దాన్ ఉఱై।
మాగవైకున్దమ్। కాణ్బదఱ్కు। ఎన్ మనమ్
ఏగ మెణ్ణుమ్। ఇరాప్పగలిన్ఱియే॥





9-3-8

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



తి.మొ.(9-3-7) పాశురంలో "తన తిరుమేనియందు (లేదా ఆళ్వార్ల హృదయమందు) అమరి ఉన్న నరసింహరూపము కలవాడై, కఠినమైన హిరణ్యకశిపుని శరీరమును వాడి అయిన నఖములు(గోర్లు)తో చీల్చినవాడు... నిత్యవాసం చేసే పరమాకాశమందున్న శ్రీవైకుణ్ఠమును చూడాలని నా మనసు రేయింబవళ్ళు ఎడతెగకుండా ఏకరీతిగా ఆశిస్తున్నది" అంటూ పరమపదం సేవించాలనే తమ కోరికను వెలిబుచ్చుతున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(9-3-8) పాశురంలో "పుణ్యపాపములు రెండింటిని, సమూలంగా నశింప చేసి, ఇక శరీరంతో మరల ఈ ఆత్మ చేరకుండా, ఉజ్జీవింప చేయుచున్న వేంకటేశ్వరుడు వేంచేసి ఉన్న తిరుమల... శ్లాఘ్యమైన ఈ భూమిపైనే ఉంది, అక్కడకు వెళ్ళి ఆశ్రయించేవారు గొప్ప భాగ్యవంతులు" అంటూ 'శరీరంతో చేరుటకు వీలులేని పరమపదమెందుకు, ఈ శరీరంతోనే చేరగలిగే తిరుమల ఉండగా' అని తిరుమలకూ పరమపదమునకు వ్యత్యాసం లేదంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

8. ఇన్ఱిపోగ। ఇరువినైయుమ్ కెడుత్తు।
ఒన్ఱి ఆక్కైప్పుగామై। ఉయ్యక్కొళ్వాన్।
నిన్ఱ వేఙ్గడమ్। నీణిలత్తుళ్ళదు।
శెన్ఱు దేవర్ గళ్। కైతొఴువార్ గళే॥


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI
9-3ORAYIRAM

# PASURAM 9,10,11

శ్రీమన్నారాయణుని ఎలా పూజించాలి?

తి.మొ.(9-3-9) పాశురంలో "ఓ స్వామీ! మంచి పుష్పము, తీర్థము, దీపము, ధూపము తీసుకుని ఆశ్రయించి తరిస్తాము అన్న తలంపే (మాకు, మీకు కూడా) అధికమై ఉన్నది కనుక (దురారాధ్యుడనే) అపవాదు లేనివాడవు, అనాదియైన కీర్తి కలవాడవు, శేషశాయి అయిన నీ శ్రీపాదపద్మములను సంశ్లేషించు విధము ఎరుగను" అంటూ శ్రియఃపతి శీలగుణమును అనుసంధించిన ఆళ్వార్లు తాము ఏ పనీ చేయలేకపోతున్నామని నైచ్యానుసంధానం చేస్తున్నారు.
తి.మొ.(9-3-10) పాశురంలో "చక్కని తూడు కల తామర పుష్పం నుండి పుట్టిన బ్రహ్మ నీ తిరునాభియందు వాసము చేస్తున్నాడు; ప్రకాశవంతమైన పొడవైన గొడ్డలి ధరించిన రుద్రుడు నీ దివ్యతిరుమేని యందు వశించి ఉన్నాడు; దాసులై నీకు పరిచర్యలు చేస్తూ ఆశ్రయించారు దేవతలు; అటువంటి నీయొక్క సౌశీల్యగుణమును అనునిత్యము కొనియాడినా పరిపూర్ణంగా స్తుతించలేను" అంటూ తమ అశక్తతను తెలియచేస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-3-11) పాశురంలో "నిరవధిక శీలగుణ సంపన్నుడైన శ్రీమన్నారాయణుని దివ్య శ్రీచరణములను గురించి గొప్ప సౌందర్యము కల తిరుకురుకాపురికి స్వామియైన శ్రీమత్ శఠకోపమునుల యొక్క శ్రీసూక్తి మాలారూపమైన వేయి పాశురాలలో ఈ పదిపాశురములను అభ్యసించినవారు పరమపదమును పొందుట పిత్రార్జితము వలె సహజము, సులభము" అంటూ మోక్షం తథ్యమని ఫలశ్రుతిని కృప చేసి ఈ తి.మొ.ని ముగించారు స్వామి నమ్మాళ్వార్లు.





9-3-9

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR

9. తొ(ఱ)ుదుమామలర్। నీర్ శుడర్ తూపఙ్గొణ్డు।
ఎ(ఱ)ుదుమొన్ను మిడు। మిగైయాడలిల్।
ప(ఱ)ుదిల్ తొల్ పుగ(ఴ్)। పామ్బణైప్పళ్ళియాయ్।
త(ఱ)ువుమాఱఱియే। నునతాళ్గళే॥

9-3-10



10. తాళతామరైయాన్। ఉనదున్దియాన్।
వాళ్ కొళ్ నీళ్ మ(ఴ)ువాళి। ఉన్ ఆగత్తాన్।
ఆళరాయ్ తొ(ఴ)ువారుమ్ అమరర్గళ్।
నాళుమ్ ఎన్ పుక(ఴ్)కో। ఉనశీలమే॥

# 26-9-2023

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం




9-3-11

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

*11. శీలమ్ ఎల్లైయిలాన్। అడిమేల్। అణి
కోలనీళ్। కురుకూర్ చ్చడకోపన్। శొల్
మాలై ఆయిరత్తుళ్। ఇవై పత్తినిన్
పాలర్। వైకున్దమ్ ఏఱుదల్। పాన్మైయే॥






9-4
మైయార్

9-4
మైయార్




**BOMMALA NALAYIRAM**



# 9-4 MAIYAR






## దాసోహం

**తాత్పర్యం అందించిన
పద్మజ గారికి దాసోహం**



**ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR**

# THIRUVAIMOZHI 9-4 MAIYAR

# AVATHARIKA PASURAM 1 ,2



9-4-AVATHARIKA



మనం ఏమి కోరుకోవాలి? దివ్యదేశాలకు ఎందుకు వెళ్ళాలి? గజేంద్రుని, ప్రహ్లాదుని రక్షించుటలో తేడా ఏమిటి?

తి.మొ.(9-4) మైయార్ అవతారిక: "పిరాట్టిమార్ల చేరిక కారణంగా శీలగుణాధికుడైన శ్రియఃపతిని సేవించాలని ఆశపడిన ఆళ్వార్లకు శ్రీమన్నారాయణుని దర్శనం లభించగా ఆ శంఖచక్రపాణిని సేవించిన ఆళ్వార్లు తృప్తులవుతూ ఆనందంతో ఈ తి.మొ.ని అనుగ్రహించారు"
తి.మొ.(9-4-1) పాశురంలో "కాటుకచే అలంకరింపబడిన న(చ)ల్లని తిరునేత్రములు కలది, కమలవాసిని అయిన అందమైన శ్రీదేవి తాయార్లు (నీ)తిరువక్షస్థలంపై చేరి నిత్యవాసం చేస్తున్న ఓ శ్రియఃపతీ! తీక్షణంగా మండుతూ ప్రకాశించే చక్రము(సుదర్శనము)ను, వలయములు కల శంఖము(పాఞ్చజన్యము)ను ధరించిన శ్రీహస్తములు కల శంఖచక్రధారీ! నిన్ను సేవించాలని నా నేత్రములు ఆశపడుతున్నాయి" అంటూ తమ నేత్రముల కోరికను వెలిబుచ్చుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-4-2) పాశురంలో "నాకు నేత్రభూతుడవైన ఓ స్వామీ! నిన్ను సేవించాలని ఆశపడి నా మనస్సు అనేక రకములుగా ఆలోచిస్తూ నిరంతరంగా ఘోషిస్తున్నది, దేవతలకు మునులకు కూడా దర్శించుటకు దుర్లభమైన నిన్ను పొందక మానను (అందుకు) అని (నిన్ను) పిలుస్తున్నాను" అంటూ తమ మనసు యొక్క వాంఛను విన్నవిస్తున్నారు ఆళ్వార్లు.





SWAMI NAMMALWAR

9-4-1



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

*1. మైయార్ కరుం కణ్ణి। కమలమలర్మేల్
శెయ్యాళ్। తిరుమార్విల్ శేర్। తిరిమాలే।
వెయ్యార్ శుడరాழி। శురిశఙ్గమేన్దుమ్
కైయా। ఉన్నై క్కాణ। క్కరుదుమెన్ కణ్ణే॥


# 27-9-2023

## తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం





SWAMI NAMMALWAR




9-3-2

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

2. కణ్ణే ఉన్నై। క్కాణక్కరుది। ఎన్నెఞ్జమ్
ఎణ్ణేకొణ్డు। శెన్దైయదాయ్ నిన్ఱు ఇయమ్బుమ్।
విణ్ణోర్ మునివర్క్కు। ఎన్ఱుమ్ కాణ్బరియాయై।
నణ్ణాదొழி యేనెన్ఱు। నానழைప్పనే॥

**THIRUVAIMOZHI 9-4**
**MAIYAR**

# PASURAM 3,4,5




9-4-3



3. అழ్లైక్కిన్ఱ అడి నాయేన్। నాయ్ కూழ్లైవాలాల్।
కుழ్లైక్కిన్ఱదుపోల। ఎన్నుళ్ళమ్ కుழ్లైయుమ్।
మழ్లైక్కన్ఱుకున్ఱ మెడుత్తు। ఆనిరైకాత్తాయ్।
పిழ్లైక్కిన్ఱదరుళెన్ఱు। పేదుఱువనే॥




9-4-4

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





4. ఉఱువదిదు ఎన్ఱు। ఉనక్కాళ్ పట్టు। నిన్కణ్
పెఱువదెదు కొలెన్ఱు। పేదైయే న్నెఞ్జమ్।
మఱుకల్ శెయ్యుం। వానవర్దానవర్కెన్ఱుమ్।
అఱివదరియ। అరియాయ అమ్మానే॥

ఏ కోరికా లేకుండా స్వామిని ఆశ్రయిస్తే ఏమి జరుగుతుంది?
అర్జునుడికి ఆళ్వార్లకు వ్యత్యాసం ఏమిటి?

తి.మొ.(9-4-3) పాశురంలో "ఓ గోవిందా! కుక్క తన చిన్న తోకతో (యజమానికి) తన అభిప్రాయం (స్పష్టంగా) తెలుపలేనట్లు... (నిన్ను) పిలుస్తూ ఉన్న దాసుడను నీచుడను అయిన నా హృదయం (కూడా తన దుఃఖాన్ని వెలిబుచ్చలేక) శిథిలమయిపోతున్నది; ఆనాడు ఇంద్రుని రాళ్ళ వర్షం నుండి గోవులను, గోపాలురను కాపాడిన నీ అనుగ్రహం తప్పిపోతుందేమోనని దుఃఖిస్తున్నాను" అంటూ ఆళ్వార్లు కణ్ణపిరాన్ యొక్క కృపకు దూరమవుతున్నానేమో అని బాధపడుతున్నారు.
తి.మొ.(9-4-4) పాశురంలో "ఎల్లప్పుడూ దేవదానవులకు తెలియబడని దుర్లభమైన నరసింహరూపివైన ఓ స్వామీ! ఇది (ఈ దాసత్వము/శేషత్వము) శ్రేష్ఠమైనది అని నీకు దాసుడనై నీ వద్ద పొందదగినది(కైంకర్యం) ఏమిటా? అని నా అమాయక (ఆకిఞ్చన్యమైన = వేరే ఉపాయం లేని) మనసు కలత పడుతున్నది" అంటూ ఆ స్వామి కైంకర్యం తమకు లభించదేమో అని దిగులుపడుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-4-5) పాశురంలో "నరసింహరూపివైన ఓ స్వామీ! నిత్యసూరులకు ఉపకారకుడవు, అపరిచ్ఛిన్న మహిమ కలవాడవు, మునుపు బ్రహ్మను సృష్టించినవాడవు, సౌందర్యము తేజస్సు కల ఆదిశేషుని పర్యంకంగా చేసుకుని పవళించిన శ్యామలమైన తిరుమేని కల శేషశాయి! నీ శ్రీపాదపద్మములను సేవించాలని నా మనసు ఆశిస్తున్నది" అంటున్నారు ఆళ్వార్లు.

**28-9-2023**



9-4-5

5. అరియాయ అమ్మానై। అమరర్పిరానై
ప్పెరియానై। ప్పిరమనై మున్పడైత్తానై।
వరివార్ అరవినణై। ప్పళ్ళికొళ్ గిణ్ణ।
కరియాన్ కழల్ కాణ। క్కరుదుం కరుత్తే॥

తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 9-4**
**MAIYAR**

# PASURAM 6,7,8








**9-4-6**

6. కరుత్తే। ఉన్నై క్కాణక్కరుది। ఎన్నెఞ్జ
తిరుత్తాగ ఇరుత్తినేన్। తేవర్ గట్కెల్లామ్।
విరుత్తా। విళఙ్గుఙ్జుడర్ చ్చోది। ఉయర
త్తొరుత్తా। ఉన్నై ఉళ్ళుమ్। ఎన్నుళ్ళముగన్దే॥

పరమాత్మ అనుగ్రహం కావాలంటే మన దగ్గర ఉండాల్సింది ఏమిటి? మనం ఏమి చెయ్యాలి?కృష్ణయ్యని చూడడం ఎలా?

తి.మొ.(9-4-6) పాశురంలో "ఓ మనసా (నా మనసుకు బలమును ఇచ్చేవాడా)! నిన్ను సేవించాలని ఆశించి నా మదిలో స్థిరంగా స్థాపించాను; నిత్యసూరులందరి కంటే గొప్పవాడా! ప్రకాశిస్తూ, కాంతి కలిగి నిరవధిక తేజోరూపమై, ఉన్నతమైన పరమపదంలో వేంచేసి ఉన్న అద్వితీయుడా! నా మనసు నిన్ను ఆనందంతో ధ్యానిస్తున్నది" అంటూ శ్రియఃపతి తమ కోరిక తీరే విధంగా తమ మదినిండా నిలిచినందుకు సంతుష్టులవుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-4-7) పాశురంలో "మిక్కిలి బలిష్టుడైన హిరణ్యకశిపుని యొక్క విశాలమైన వక్షస్థలమును రెండు భాగాలుగా చీల్చిన నఖములు(గోర్లు) కల నరసింహమైన రూపము కలవాడా! సంతోషంగా నిన్ను ధ్యానిస్తున్న నా హృదయం యొక్క లోలోపల అమరికతో విశాలంగా వేంచేసి ఉన్న పరిశుద్ధుడా!" అంటూ ప్రహ్లాదుని ఆర్తిని తీర్చిన విధంగా తమను కూడా అనుగ్రహించిన తీరును అనుసంధిస్తూ, శ్రీహరిని స్తుతిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-4-8) పాశురంలో "(ఆలోచిస్తే) ఒకటే అన్న విధంగా తోచే (వేదబాహ్యమైన) ఆరుమతముల చేతను చలింపబడనివాడు; సమస్త పదార్థాలకు అంతర్యామియైన ప్రధానుడు; దేవతలందరికీ కారణభూతుడైన శ్రీకృష్ణ పరమాత్మను దర్శించాను" అంటూ తమకు లభించిన భాగ్యానికి పొంగిపోతున్నారు ఆళ్వార్లు.






**9-4-7**

7. ఉగన్దే ఉన్నై। ఉళ్ళుమ్ ఎన్నుళ్ళత్తు। అగమ్బాల్
అగన్దానమర్ న్దే। ఇడఙ్గొణ్డ అమలా।
మిగుమ్‌దానవన్ మార్వగలం। ఇరుకూఱా।
నగన్దాయ్। నరసింగమదాకియ ఉరువే॥

**29-9-2023**

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**






**9-4-8**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

8. ఉరువాగియ। ఆఱుశమయఙ్గట్కెల్లామ్।
పొరువాగినిన్దానవన్। ఎల్లాప్పొరుట్కుమ్।
అరువాగియఆదియై। త్తేవర్కట్కెల్లామ్।
కరువాగియ కణ్ణనై। క్కణ్డుకొణ్డేనే॥


# THIRUVAIMOZHI 9-4 MAIYAR

# PASURAM 9,10,11













9-4-9

9. కణ్ణుకొణ్ణు। ఎన్కణ్ణిణై ఆరక్కళిత్తు।
పణ్ణైవినై యాయిన। పర్ట్రోడఱుత్తు।
తొణ్డర్కముదుణ్ణ। చొల్ మాలైగళ్ శొన్నేన్।
అణ్డత్తమరర్ పెరుమాన్। అడియేనే॥

భగవంతునికి/ఆచార్యులకు దాసులుగా ఉండడం వలన ప్రయోజనమేమిటి?

తి.మొ.(9-4-9) పాశురంలో "అండములకు నిత్యసూరులకు కూడా స్వామియైన శ్రియఃపతికి దాసుడనైన నేను నా ఇరునేత్రముల ద్వారా పరిపూర్ణంగా సర్వేశ్వరుని దర్శించి, ఆనందించి, నా ప్రాచీన కర్మలన్నింటినీ సమూలంగా నశింపచేసుకుని, భాగవతులు 'భగవదనుభవం అనే అమృతపానం' చేసే విధంగా శబ్దసందర్భ రూపమైన వాఙ్మాలికలైన తిరువాయ్మొళ్ళిని అందించాను" అంటూ తాము సర్వేశ్వరుని సేవించి, దాసుడైన కారణంగా తి.మొ.ని అనుగ్రహించే భాగ్యాన్ని పొందామంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-4-10) పాశురంలో "ఇతడు దాసుడు అని నాకు సంపూర్ణ అనుగ్రహమును అందించిన గొప్పవాడు, నిండైన కీర్తి కలవాడు, అందమైన రెక్కలు కల గరుడాళ్వార్లను ధ్వజముగా కలవాడు, (యోగ్యాయోగ్యనిరూపణ చేయకుండా) సంకోచము లేకుండా లోకాలను కొలిచిన తిరువడి కల త్రివిక్రమ స్వామిని పొంది దాసుడనైన నేను ఉజ్జీవించాను" అంటూ సర్వేశ్వరుడికి దాసుడైన కారణంగా తాము ఉజ్జీవించిన విధమును తెలుపుతున్నారు ఆళ్వార్లు.







9-4-10

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

# 31-9-2023


తి.మొ.(9-4-11) పాశురంలో "ఎడతెగని మదము కల కువలయాపీడము అనే ఏనుగును సంహరించిన గోవిందుని పరంగా, బురదతో నిండిన పొలములు కల అందమైన తిరుకుకాపురీధీశులైన శ్రీమత్ శఠకోపమునులు శతకములు(పత్తులు)గా పాయించిన అద్వితీయమైన వేయి పాశురాలలో ఈ పది పాశురాలు తమ భోగ్యత చేత నిత్యసూరుల హృదయమును కదిలించి, దేవాదిదేవుడైన స్వామినే అందిస్తాయి" అంటూ ఫలశృతిని కృప చేసి ఈ తి.మొ.ని ముగించారు స్వామి నమ్మాళ్వార్లు.

10. అడియానివనెన్ఱు। ఎనక్కారరుళ్ శెయ్యుమ్
నెడియానై। నిఱై పుగళ్। అఞ్జిఱైప్పుళ్ళిన్
కొడియానై। కున్ఱామల్। ఉలగమళన్ద
అడియానై। అడైన్దడియేన్। ఉయ్న్దవాఱే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR








9-4-11



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

*11. ఆఱామదయానై। అడర్త్తవన్ఱన్నై।
శేఱార్ వయల్। తెన్కురుకూర్చ్చడకోపన్।
నూఱే శొన్న। ఓరాయిరత్తుళిప్పత్తుమ్।
ఏఱేతరుమ్। వానవర్ తమ్ ఇన్నుయిర్కే॥



యతిరాజనాథవల్లి గోష్ఠి
9-5
ఇన్నుయిర్
9-5
ఇన్నుయిర్




**BOMMALA NALAYIRAM**

**THIRUVAIMOZHI 9-5**
**INNUYIR**






# దాసోహం



తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం



చిత్రాలను అందించిన వారు: అడియేన్ నంబూరు శిరీష రామానుజ దాసి గుంటూరు

దాసోహం

**THIRUVAIMOZHI 9-5 INNUYIR**

## INNUYIR 9-5 AVATHARIKA







ఆడవారి బాధను ఆడవారే అర్థం చేసుకోకపోతే ఎలా?!

తి.మొ.(9-5) ఇన్నుయిర్ అవతారిక: "గత తి.మొ.లో సర్వేశ్వరుని మానసికంగా దర్శించిన ఆళ్వార్లు ప్రత్యక్షంగా స్వామిని సేవించాలనే ఆర్తి కలిగి అర్థించగా, అది నెరవేరనందున బాధతో త్వర కలిగిన వారయి, పిరాట్టి అవస్థను పొంది, శ్రియఃపతినే ధ్యానిస్తుంటే, తమ చుట్టూ ఉన్న పక్షులు, మేఘములు అన్నీ ఆ పరమాత్మనే తలపింప చేస్తూ బాధిస్తుండగా... తమ ఆర్తిని ఈ తి.మొ.లో తెలియచేస్తున్నారు పరాఙ్ముశ నాయిక."

తి.మొ.(9-5-1) పాశురంలో "ఓ ఆడకోకిలలారా! మీకు మంచి ప్రాణమై ఉన్న మగపక్షి, మీరూ కలిసి పలుకుతూ.. ఇక్కడ నా ప్రాణము బాధపడే విధంగా మీ సంశ్లేష కారణ ధ్వనులు చేయవద్దు, నా ప్రాణనాథుడైన శ్రీకృష్ణ పరమాత్మను మీరు పిలవడం లేదు, నా ప్రాణాన్ని హరించి వానికిచ్చే మీకు ఇంత కష్టం అవసరమా!?" అంటూ కణ్ణపిరాన్ తో తమను చేర్చకపోగా, తమ దుఃఖాన్ని పెంచే విధంగా ధ్వని చేయుట కోకిలలకు యుక్తము కాదంటున్నారు పరాఙ్ముశ నాయిక.

తి.మొ.(9-5-2) పాశురంలో "ఓ క్రౌంచ పక్షులారా! మీరూ, మీ మగపక్షులూ ఎంతోకాలముగా సంశ్లేష సుఖం చేత కరిగిపోతూ ఏవేవో ధ్వనులు చేస్తున్నారు, నన్ను బాధించుటకు ఇంత చేయనవసరం లేదు; అయ్యో! ఆశ్చర్యభూతుడైన ఆ గోవిందుడు ఒక్కరికి కూడా నిజాయితీ ఉన్నవాడు కాడు, ఇక నా ప్రాణము వాని చేతిలో చిక్కుకుపోయింది" అంటూ బాధపడుతున్నారు ఆళ్వారు నాయిక.





**9-5-1**






**AVATHARIKA PASURAM 1,2**

**9-10-2023**


**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

1. ఇన్ ఉయిర్ శేవలుమ్। నీరుమ్ కూ్కవిక్కొణ్డు। ఇఱైత్తనై
ఎన్ ఉయిర్ నోవ మిழఱ్ఱేన్మిన్। కుయిల్ పేడైకాళ్।
ఎన్ ఉయిర్ కణ్ణపిరానై। నీర్ వరకూ్కవుగిలీర్।
ఎన్ ఉయిర్ కూవి కొడుప్పార్కు్కమ్। ఇత్తనైవేణ్డుమో॥

**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**







**9-5-2**


**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



2. ఇత్తనై వేణ్డువదన్ఱు అన్ఱో। అన్ఱిల్ పేడైగాళ్।
ఎత్తనై నీరుమ్ నుమ్ శేవలుమ్। కరైన్దు ఏఙ్గుదిర్।
విత్తగన్ కోవిన్దన్। మెయ్యనల్లన్ ఒరువర్కు్కమ్।
అత్తనైయామ్ ఇని। ఎన్నుయిర్ అవన్ కైయదే॥

**THIRUVAIMOZHI 9-5**
**INNUYIR**







**9-5-3**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

శ్రీమహాలక్ష్మిని శ్రీమన్నారాయణుడు తన వక్షస్థలమందు ఎందుకు నిలిపాడు!?

తి.మొ.(9-5-3) పాశురంలో "ఓ ఆడ కౌ్రంచపక్షులారా! నా నిండు ప్రాణము వాని వశమై పోయింది; మీరు సంశ్లేష సుఖమందు మునిగి ఏవేవో మాటలను చెప్పి నా చుట్టుప్రక్కల సంచరిస్తున్నారు; పుణ్యము చేయని పాపాత్మురాలినైన నా ప్రాణము ఇక్కడ లేదు; మీ యొక్క ప్రణయ పరవశమైన ధ్వనులు విన్నాక, ఏ కారణంతో ధరించి ఉండగలను?" అంటూ పక్షుల కోలాహల ధ్వనులకు తాము తట్టుకుని ఉండలేనంటున్నారు పరాఙ్ముఖ నాయిక.
తి.మొ.(9-5-4) పాశురంలో "ఓ మయూరములారా! మీ ధ్వని విని కూడా ఆశ్చర్యభూతుడైన మన కృష్ణయ్య బయటకు రావడం లేదు; మీరూ మీ మగపక్షులు కలిసి గట్టిగా ధ్వని చేయకండి; నా మనోవాక్కాయములు వాని వద్ద చేరి ఉన్నాయి, శరీరము ప్రాణము మాత్రం మధ్యన ఉండి బాధపడుతున్నాయి" అంటూ నెమళ్ళ శబ్దం తమను మరింతగా బాధిస్తున్నదంటున్నారు ఆళ్వారు నాయిక.
తి.మొ.(9-5-5) పాశురంలో "దగ్గరే ఉండి బాధిస్తున్న నా చిన్న చిలుకలారా! మీకు నన్ను బాధించే అవకాశమే లేదు, మీరు గొణగకండి; ఇంద్రజాలములను (తన సౌందర్య సౌశీల్యాది మాయలను) చూపించి ఈ సప్తలోకాలను స్వాధీనపరుచుకున్న మన మాధవుడు నా ప్రాణమును నశింప చేయుటకు మంచి ఉపాయం ఆలోచించాడు" అంటూ సర్వశక్తిమంతుడైన స్వామియే తమను అంతం చేయాలని అనుకుంటున్నాడు కనుక ఇక చిలుకల సహాయం వానికి అవసరం లేదంటూ బాధపడుతున్నారు నాయిక.

3. అవన్ కైయదే ఎనదారుయిర్। అన్ఱిల్ పేడైకాళ్।
❶ఎవమ్ శొల్లి నీర్ కుడైన్దు ఆడుదిర్। పుడైశూழవే।
తవమ్శెయ్‌దిల్లా। వినై యాట్టియేన్ ఉయిరిఙ్గుణ్డో।
❷ఎవమ్శొల్లినిఱ్ఱుమ్। నుమ్ ఏఙ్గు కూక్కురల్ కేట్టుమే॥

# 10-10-2023





**9-5-4**






**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

4. కూక్కురల్ కేట్టుమ్। నమ్ కణ్ణన్ మాయన్ వెళిప్పడాన్।
మేల్ కిళైకొళ్ళేన్మిన్। ❸నీరుమ్ శేవలుమ్ కోழிకాళ్।
వాక్కుమ్ మనముమ్ కరుమముమ్। నమక్కు ఆఙ్గదే।
ఆక్కైయుమ్ ఆవియుమ్। అన్దరమ్నిన్ఱు ఉழలుమే॥


**PASURAM 3,4,5**

**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**







**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**9-5-5**

5. అన్దరంనిన్ఱుழల్‌గిన్ఱ। యానుడైపూవైగాళ్।
నున్దిరత్తేదుమిడై ఇల్లై। కుழఱేన్మినో।
ఇన్దిర ఞాలఙ్గళ్కాట్టి। ఇవ్వేழులగుమ్‌కొణ్డ।
నన్దిరుమార్పన్। నమ్మావిఉణ్ణనన్గెణ్ణినాన్॥


# THIRUVAIMOZHI 9-5
# INNUYIR

## PASURAM 6,7,8









9-5-6



చనిపోయేవారిని కూడా బ్రతికించేది "రామనామం"! విరహులను వేధించేది "కృష్ణనామం"!!!

తి.మొ.(9-5-6) పాశురంలో "(ఆపద సమయంలో సహాయం చేస్తుందని) బాగా ఆలోచించి నేను పెంచిన జ్ఞానం లేని చిన్ని చిలుకా! మధురమైన కంఠంతో ధ్వని చేయవద్దు (ఎందుకంటే) నా పూర్ణప్రాణమైన కాకుత్థ్స కుల తిలకుడు... నీ ఎర్రని అధరములను పోలిన తిరుఅధరములు, తిరునేత్రములు, శ్రీహస్తములు, శ్రీపాదములు, నీ వంటి చల్లని శ్యామలమైన కాంతి కలవాడైన శ్రీరామచంద్రుడు నాతో కలసి, విడిపోయాడు" అంటూ తమ విరహస్థితిని తెలియక భగవన్నామములను చెప్తున్న తమ పెంపుడు చిట్టిచిలుకను వారిస్తున్నారు నాయిక.

తి.మొ.(9-5-7) పాశురంలో "కలిసి ఎడబాసినవాడు, అందమైన పద్మము వంటి తిరునేత్రములు ఎర్రని తిరుఅధరములు కలవాడు, మాసిపోని నీలమాణిక్యము వంటివాడు, ఆశ్చర్యభూతుడైన శ్రీకృష్ణపరమాత్మ వలె... వంగి ఉన్న ధనస్సుతో కూడి మెరిసే మేఘ సమూహములారా! మీ రూపములను చూపించకండి, అది నా ప్రాణమునకు మృత్యువై ఉన్నది" అంటూ కణ్ణన్ తిరుమేనిని పోలి ఉన్న మేఘములను చూసి తాము మిక్కిలి బాధ పడుతున్నామంటున్నారు పరాఙ్కుశనాయిక.

6. నన్గు ఎణ్ణి నాన్ వళర్త్త। శిఱుకిళిప్పైదలే।
ఇన్ కురల్ నీ మిழఱ్ఱేల్। ఎన్నారుయిర్ కాకుత్తన్।
నిన్ శెయ్య వాయొక్కుమ్ వాయన్। కణ్ణన్ కైకాలినన్।
నిన్ పశుమ్ శామ నిఱత్తనన్। కూట్టుణ్డు నీజ్గినాన్।







9-5-7

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR



7. కూట్టుణ్డు నీజ్గియ। కోల త్తామరైక్కణ్ శెవ్వాయ్।
వాట్టమిలెన్ కరుమాణిక్కమ్। కణ్ణన్ మాయన్పోల్।
కోట్టియ విల్లోడు। మిన్ను మేగక్కుழాజ్గళ్ కాళ్।
కాట్టేల్మిన్ నుమ్మురు। ఎన్ను యిర్క్కదు కాలనే॥

11-20-2023





9-5-8

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR



తి.మొ.(9-5-8) పాశురంలో "ఓ అజ్ఞానంతో కూడిన చిన్న కోకిలలారా! (విరహ వేదనతో ఉన్న) నా ప్రాణమునకు ఆ స్వామి తిరునామం మృత్యువు వంటిది అని మిమ్మల్ని నేను (పలుకవద్దని) యాచించాను, అయినా ఆ శ్రీకృష్ణపరమాత్మ తిరునామములనే చెప్పి నన్నంతం చేస్తున్నారు; పెరుగుతో కలిపిన చద్దన్నము, పాలతో చేసిన ప్రసాదమును పెట్టి స్వామి తిరునామములను మీకు నేర్పినందుకు మంచి ప్రత్యుపకారం చేసారు, గొప్పవారే" అంటూ బాధతో కోకిలలను దెప్పుతున్నారు ఆళ్వారు నాయిక.

8. ఉయిర్క్కదు కాలనెన్ఱు। ఉమ్మై యాన్ ఇరన్దేఱ్కు। నీర్
కుయిల్ పైదల్కాళ్। కణ్ణన్ నామమే కుழఱి క్కొన్ఱీర్।
తయిర్ ప్పழఞ్జోర్ట్రోడు। పాలడిశిలుమ్ తన్దు। శొల్
పయిఱ్ఱియ నల్ వళమూట్టినీర్। పణ్బుడైయీరే॥

**తాత్పర్యం అందించిన పద్మజ గారికి దాసోహం**

THIRUVAIMOZHI
9-5 INNUYIR

PASURAM 9,10,11





9-5-9





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

ఇది వింటే ఎవరికైనా మనసు కరిగిపోతుంది!!!

తి.మొ.(9-5-9) పాశురంలో "చక్కగా పాడుతున్న తుమ్మెదలతో కూడిన ఓ చిన్న తుమ్మెదలారా!చల్లని నీటితో నిండి ఉన్న తటాకంలో పద్మములు వికసించినట్లున్న విశాలమైన తిరునేత్రములు కల శ్రీకృష్ణపరమాత్మ నా ప్రాణమును అపహరించి ఎడబాసాడు, కావున మీ మధుర ధ్వని పుండు లోపల ఈటెతో గుచ్చినట్లు (బాధగా) ఉంది, పాడకండి" అంటూ ప్రార్థిస్తున్నారు పరాఙ్కుశ నాయిక.
తి.మొ.(9-5-10) పాశురంలో "కొలనులలో సంచరించే సామర్థ్యం కల ఓ నారపక్షులారా! నేను కూడా మనకు ప్రాప్యమైన పరమపదమందు వేంచేసిన శ్రీవైకుణ్ఠనాథుని తిరువడిగళ్ళను చేరిపోవాలని సిద్ధమయ్యాను, ఇక మీరు గుంపుగా చేరి యోచించి ఏమి ప్రయోజనము? ఆభరణం వంటి అందమైన (విలక్షణమైన) నా శరీరము కూడా క్రమంగా వదిలిపోవడానికే ప్రయత్నిస్తున్నది..., దేశమంతా (నావలె కాకుండా) మంచి సుఖమును పొంది సమృద్ధమై ఉండుగాక" అంటూ నారపక్షులు తమను అంతం చేయాలని చూస్తున్నాయేమో ఆ అవసరం లేదు తామే నశించిపోతున్నామని మిక్కిలి దుఃఖపడుతూ, లోకం మాత్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు ఆళ్వారు నాయిక.

9. ❶పణ్బుడై వణ్డొడు తుమ్బికాళ్। పణ్మిఴఱ్ఱేల్ మిన్।
పుణ్బురై వేల్కొండు। కుత్తాలొక్కుమ్ నుమ్మిన్ కురల్।
తణ్బొరు నీర్ తడమ్ తామరై। మలర్ న్దాలొక్కుమ్।
కణ్బొరుమ్ కణ్ణన్। నమ్మావియుణ్డు ఎఴనణ్ణినాన్॥





9-5-10

12-10-2023



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తి.మొ.(9-5-11) పాశురంలో "(సర్వేశ్వరుని నిరంతర గుణానుభవం ద్వారా) సుఖములను కలుగచేసి, సర్వ వ్యాప్తమై ఉన్న తన కీర్తిని చిరకాలము స్తుతించే విధంగా తమను అనుగ్రహించిన ఆశ్చర్యభూతుడైన కృష్ణయ్యను గురించి.. దక్షిణ దిక్కున ఉన్న తిరుకురుకాపురికి స్వామియైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన వేయి పాశురాలలో ఈ పదిపాశురాలు (ఈ తి.మొ.లోని తొమ్మిది పాశురాలతో కలిపి అత్యంత దుఃఖభరితమైన పదవ పాశురం) ముల్లోకములను కరిగించును" అంటూ ఈ తి.మొ. యొక్క భోగ్యత్వము నిత్యసూరులకు సైతం మనోశైథిల్యాన్ని కలుగచేస్తుందంటూ ఈ దశకాన్ని ముగించారు స్వామి నమ్మాళ్వార్లు.

10. ఎఴనణ్ణినాముమ్। నమ్ వాననాడనోడొన్ఱినోమ్।
పఴన నల్ నారైక్కుఴాజ్గల్ కాళ్। పయిన్ఱెన్నిని।
ఇళ్గైనల్ల ఆక్కైయుమ్। పైయవే పుయక్కఱ్ఱదు।
తళ్గైనల్ల ఇన్బుమ్ తలైప్పెయ్దు। ఎజ్గుమ్ తళ్గెక్కవే॥

తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం

9-5-11







ముల్లోకాలు




దుఃఖం

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



*11. ఇన్బుమ్ తలైప్పెయ్దెజ్గుమ్ తళ్గైత్త। పల్లాఴికుక్క।
తన్పుకఴ్రేత్త। తనక్కరుళ్ శెయ్ద మాయనై।
తెన్ కురుకూర్ చ్చడకోపన్। శొల్లాయిరత్తుళివై।
ఒన్బదోడొన్ఱుక్కుమ్। మూవులగుమురుగుమే॥




9-6
ఉరుకుమాల్


9-6
ఉరుకుమాల్




**BOMMALA NALAYIRAM**

**9-6 URUKUMAL**






**DASOHAM**



తాత్పర్యం
అనుగ్రహించిన
పద్మజ గారికి
దాసోహం



ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

**THIRUVAIMOZHI 9-6**
**URUKUMAL**

**AVATHARIKA**
**PASURAM 1**


ఒకరి వల్ల మనకి తట్టుకోలేనంత దుఃఖము వచ్చినప్పుడు మనం ఏమి చెయ్యాలి?

తి.మొ.(9-6) ఉరుకుమాల్ అవతారిక: "గత తి.మొ.లో అంతులేని దుఃఖాన్ని అనుభవించిన పరాఙ్ముఖనాయిక గతంలో శ్రియఃపతి 'ఇరుత్తుమ్ వియన్దు' అనే తి.మొ.లో తమతో కలిసిన సంశ్లేషానుభవాన్ని తలచి కొంచెం స్థిమితపడి, ఆనక ఈ తి.మొ.లో తిరుక్కాట్కరై అనే దివ్యదేశమందు వేంచేసి ఉన్న తిరుక్కాట్కరై అప్పన్ సౌశీల్యానికి శిథిలమవుతున్నారు ఆళ్వార్లు."
తి.మొ.(9-6-1) పాశురంలో "(ప్రతి)దారి అంతా నల్లకలువలు పరిమళిస్తున్న తిరుక్కాట్కరై అనే దివ్యదేశమందు అమరికతో వేంచేసి ఉన్న మాయావి యొక్క ఆశ్చర్యచేష్టితములను తలచినప్పుడల్లా... మనసు కరుగుతున్నది, ఆత్మ తట్టుకోలేనంతగా అభినివేశం పెరిగిపోతున్నది, అయ్యో! చపలుడనైన నేనేమి చేసేది!?" అంటూ తిరుక్కాట్కరై అప్పన్ సౌశీల్యానికి శిథిలమవుతున్నారు ఆళ్వార్లు.




# 13-10-2023




**9-6-1**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



*1. ఉరుగుమాల్ నెఞ్జమ్। ఉయిరిన్ పరమన్ఱి।
పెరుగుమాల్ వేట్కైయుమ్। ఎన్ శెయ్‌గేన్ తొణ్డనేన్।
తెరువెల్లాం కావికమழ్। తిరు❶క్కాట్కరై।
మరువియమాయన్దన్। మాయమ్‌నినైతొఱే॥

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

THIRUVAIMOZHI 9-6
URUKUMAL

PASURAM 2,3

# 16-10-2023



9-6-2



2. ఎనైతోఱుం శొల్లున్దోఱుం నెఞ్జిడిన్దుగుమ్।
ఎనై కొళ్ శీర్పాడిలుం వేమెనదారుయిర్।
శునైకొళ్ పూఞ్జోలై తెన్కాట్కరై ఎన్నప్పా।
నినైకిలేన్ నాన్ ఉనక్కాట్చెయ్యుం నీర్మైయే।

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం

సర్వులనూ రక్షించే సర్వేశ్వరుడు తనను తాను తక్కువ చేసుకున్న వైనము విందామా!

తి.మొ.(9-6-2) పాశురంలో "తటాకములు కల పూదోటలచే పరివేష్టితమైన అందమైన తిరుక్కాట్కరై దివ్యక్షేత్రమందు వేంచేసి ఉన్న నా స్వామీ! (నీ సౌశీల్యమును) తలచినప్పుడెల్లా, అనుసంధించినప్పుడంతా నా మనసు శిథిలమై కరిగిపోతున్నది, పాపాలను హరించే నీ కళ్యాణగుణములను పాడినప్పుడల్లా నా సంపూర్ణమైన ఆత్మ ప్రేమాతిశయంతో దహించుకుపోతున్నది, నేను నీకు కైంకర్యము చేయుచున్న (నీవు నాకు చేసిన కైంకర్యము అని చెప్పలేక ఇలా చెప్పుట) నీ(సౌశీల్య) స్వభావము తలచుకోవడానికి కూడా సాధ్యం కావడం లేదు" అంటూ శిథిలమవుతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-6-3) పాశురంలో "మిక్కిలి అందమైన తోటలచే చుట్టబడిన దక్షిణదిక్కున ఉన్న తిరుక్కాట్కరై దివ్యక్షేత్రమందు వేంచేసి ఉన్న నా స్వామీ! నీ సౌశీల్యము చేత నా మనసును మోసగించి (నాచే దాస్యము స్వీకరిస్తానని), ప్రవేశించి నన్ను ఆర్ద్రత కలవానిగా చేసి నాకు అంతరాత్మవై ఉండి నా ఆత్మను అనుభవించావు,.. ఓ నీలమేఘశ్యామా! నీ వంచనలను తెలుసుకోలేక పోతున్నాను" అంటూ తపిస్తున్నారు ఆళ్వార్లు.





NELAMEGHASYAMA

9-6-3




3. నీర్మైయాల్ నెఞ్జమ్। వఞ్జిత్తు ప్పుగున్దు। ఎన్నై
ఈర్మైశెయ్దు। ఎన్నుయిరాయ్ ఎన్ను యిరుణ్డాన్।
శీర్ మల్గు శోలై। తెన్ కాట్కరై ఎన్నప్పన్।
కార్ముకిల్వణ్ణన్। కళ్వమఱిగిలేన్॥

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI
GUNTUR


**THIRUVAIMOZHI 9-6**
**URUKUMAL**

# PASURAM 4,5



వామన క్షేత్రం






## 9-6-4

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



4. అఱిగిలేన్తన్నుళ్। అనైత్తులగుం నిఱ్క।
నెఱిమైయాల్తానుం। అవట్రుళ్ నిఱ్కుమ్బిరాన్।
వెఱికమఴ్ శోలై। తెన్కాట్కరై ఎన్నప్పన్।
శిఱియ ఎన్నారుయిరుణ్డ। తిరు అరుళే॥

తి.మొ.(9-6-4) పాశురంలో "తన సంకల్పంలోనే సమస్త లోకాలు ఉండగా, తాను కూడా (శేషశేషిభావ) సంబంధం చేత ఆ పదార్థాలకు అంతరాత్మగా అయి ఉన్న ఉపకారకుడు మరియు పరిమళభరితమైన తోటలు కల స్పృహణీయమైన తిరుక్కాట్కరై దివ్యక్షేత్రమందు వేంచేసి ఉన్న నా స్వామి.. క్షుద్రమైన నా ఆత్మను అనుభవించిన వ్యామోహమును తెలుసుకొనలేను" అంటూ సర్వేశ్వరుని వ్యామోహగుణమునకు కరిగిపోతున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-6-5) పాశురంలో "దివ్యానుగ్రహం చేసేవాని వలె నా మనసులో ప్రవేశించి, నా శరీరమును ఆత్మను కూడా ఒకేసారి అనుభవించాడు. సౌందర్యం వర్ధిల్లే తోటలు కల అందమైన తిరుక్కాట్కరై దివ్యక్షేత్రమందు వేంచేసి ఉన్న నాకు స్వామి, నీలమేఘశ్యాముడు అయిన మన శ్రీకృష్ణపరమాత్మ యొక్క మాయలు ఎంతాశ్చర్యకరములు!" అంటూ విస్మితులవుతున్నారు ఆళ్వార్లు.

## 16-10-2023

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం







## 9-6-5




5. తిరు అరుళ్ శెయ్బవన్ పోల। ఎన్నుళ్పుగున్దు।
ఉరువముం ఆరుయిరుం। ఉడనే ఉణ్డాన్।
తిరువళర్ శోలై। తెన్కాట్కరై ఎన్నప్పన్।
కరువళర్మేని। ❷ నఙ్గణ్ణన్ కళ్వఙ్గళే॥

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

THIRUVAIMOZHI 9-6
URUKUMAL

# PASURAM 6,7,8





9-6-6




6. ఎన్ కణ్ణన్ కళ్వం। ఎనక్కు శెమ్మాయ్ నిఱ్కుమ్
అమ్ కణ్ణనుణ్ణ। ఎన్నారుయిర్కోదిదు।
పున్ కణ్మైయెయ్ది। పులమ్బి ఇరాప్పగల్।
ఎన్ కణ్ణనెన్ఱు। అవన్కాట్కరై ఏత్తుమే॥

17-10-2023

ఇది ఇరువురు స్త్రీ-పురుషుల మధ్య ప్రేమ కాదు!ఆత్మకు పరమాత్మకు మధ్య ఉన్న అపురూపమైన బంధం!!
అపురూపమైన ఆళ్వార్లను పొందిన మన కృష్ణయ్య ఇప్పుడు ఎలా ఉన్నాడు?!

తి.మొ.(9-6-6) పాశురంలో "నా కృష్ణయ్య కపటపు చేష్టితములు నాకు వాస్తవములుగానే అనిపిస్తున్నాయి (అందుకే) అందగాడైన శ్రీకృష్ణపరమాత్మ చేత అనుభవింపబడిన నా ఈ ఆత్మ అసారమై దైన్యమును పొందినప్పటికీ మరల 'నా కృష్ణా!' అంటూ రేయింబవళ్ళు ఘోషించి, ఆ స్వామి వేంచేసి ఉన్న తిరుక్కాట్కరై దివ్యక్షేత్రాన్నే స్తుతిస్తున్నది" అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-6-7) పాశురంలో "నా చేత కైంకర్యం స్వీకరించేవాని వలె నాలో ప్రవేశించి నా ఆత్మను అనుభవించిన వంచకుడైన శ్రీకృష్ణపరమాత్మ చేత నా ఆత్మ అపహరింప బడినది, అయినా ఇంకా కొంచెం మిగిలి ఉన్నట్లుగా నా ఈ ఆత్మ తిరుక్కాట్కరై దివ్యక్షేత్రాన్నే కీర్తిస్తున్నది, నాకు భవ్యమైన కృష్ణయ్యా! అంటున్నది,.. నాలోని అభినివేశం అనే వ్యాధి మరింత పెరిగిపోయే విధంగా ఆ కృష్ణయ్యనే ధ్యానిస్తూ నా ఆత్మ శిథిలమై కరిగిపోతున్నది" అంటూ తమ ఆత్మను పూర్తిగా అనుభవించినా ఇంకా అనుభవించే వానివలె ఉండే కృష్ణయ్య వ్యామోహానికి  మరింతగా కరిగిపోతున్నారు ఆళ్వార్లు.




9-6-7

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR



7. కాట్కరై ఏత్తుం। అదనుళ్ కణ్ణా ఎన్నుమ్।
వేట్కైనోయ్ కూర। నినైన్దు కరైందుగుమ్।
ఆట్కొళ్వానొత్తు। ఎన్ ఉయిరుణ్ణ మాయనాల్।
కోట్ కుఱైపట్టదు। ఎన్నారుయిర్కోళుణ్డే

తి.మొ.(9-6-8) పాశురంలో "నా వలన కైంకర్యాన్ని ఏమీ స్వీకరించకుండానే నిర్హేతుకంగా వచ్చి నా ఆత్మను అనుభవించాడు, అంతేకాక ప్రతిదినము వచ్చి నన్ను సంపూర్ణంగా తాను అనుభవించాడు ఆ నీలమేఘశ్యాముడు; అందమైన తిరుక్కాట్కరై దివ్యక్షేత్రమందు వేంచేసి ఉన్న నా స్వామికి దాసుడనయి నా ఈ ఆత్మ పడిన బాధను ఏమని చెప్పేది!?" అంటూ ప్రతినిత్యం తమను అనుభవించినా ఎప్పటికప్పుడే అలభ్యలాభం పొందినట్లుగా అనుభవించే పరమాత్మ యొక్క సౌశీల్యము తమను  మిక్కిలి బాధిస్తున్నదంటున్నారు ఆళ్వార్లు.



9-6-8



కొచ్చి సమీపంలోని తిరుకట్కరై దివ్య దేశం

వామన క్షేత్రం




తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం

8. కోళుణ్డానన్ఱి వన్దు। ఎన్నుయిర్తానుణ్డాన్।
నాళునాళ్వన్దు। ఎన్నై ముర్ర వున్తానుణ్డాన్।
కాళనీర్మేగ। త్తెన్ కాట్కరై ఎన్నప్పుఱ్కు।
ఆళన్రేపట్టదు। ఎన్నారు యిర్ పట్టదే

# THIRUVAIMOZHI 9-6 URUKUMAL

# PASURAM 9,10,11





9-6-9

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

పరమాత్మ మనపై చూపే ప్రేమ ముందు మనం ఆ స్వామిపై చూపించే భక్తి కానీ ప్రేమ కానీ ఏపాటిది!?

తి.మొ.(9-6-9)పాశురంలో "పెద్ద దళములు/బలమైన తూడు కల తామరలను పోలిన తిరునేత్రములు కలవాడు, పండు వంటి ఎర్రని తిరుఅధరములు కలవాడు, సాటిలేని అందం కల మేఘము వంటివాడు, స్పృహణీయమైన తిరుక్కాట్కరై దివ్యక్షేత్రమును వాసస్థానముగా కలవాడు, వీరశ్రీ ఇత్యాది కల్యాణగుణములు ప్రకాశించేవాడు, నాలుగు విశాలమైన భుజములు కలవాడు, దేవతలకు ఉత్పత్తి స్థానమైన సముద్రము వంటి సర్వేశ్వరుని విషయమై నా ఆత్మ పడుతున్న బాధ, ఎవరి ఆత్మ పడుతున్నది!?" అంటూ నిత్యసూరులు కూడా తమవలె బాధపడలేదంటూ స్వామి సౌశీల్యానికి శిథిలమైపోతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-6-10)పాశురంలో "నిన్ను చూడగానే (నీ గుణములను) పోగు చేసుకుని,  పరిపూర్ణంగా నిన్ను గ్రహించి అనుభవించాలనే అభినివేశంతో ఉన్నాను నేను, కానీ నాకంటే ఎక్కువగా, నాకంటే ముందుగా ఆశించి, తాను నన్ను సంపూర్ణంగా పానము చేస్తున్నాడు,.. ఆ నీలమేఘము వంటి ఉదారుడైన తిరుక్కాట్కరై అప్పన్ మిక్కిలి త్వర కలవాడు" అంటూ ఆ స్వామికి తమకంటే అభినివేశం ఎక్కువ ఉన్నదంటున్నారు ఆళ్వార్లు.

9. ఆరు యిర్ పట్టదు। ఎనదుయిర్ పట్టదు।
పేరితழ் త్తామరైక్కణ్। కనివాయదు ఓర్
కారెழிల్మేగ। త్తెన్ కాట్కరైక్కోయిల్కొళ్।
శీరెழிల్ నాల్తడన్దోళ్। తెయ్వవారిక్కే॥




18-10-2023


9-6-10

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

తి.మొ.(9-6-11)పాశురంలో "త్వర/కోపం కలవాడై కంసుని సంహరించిన ఉపకారకుడైన శ్రీకృష్ణపరమాత్మను గురించి ధ్వజములతో కూడిన ప్రాకారములతో పరివేష్టితమైన దక్షిణదిక్కున ఉన్న తిరుకురుకాపురికి స్వామియైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన అందమైన వేయి పాశురాలలో ఈ పది పాశురముల చేత మన జన్మము నశించడమే కాక ఎండమావుల వంటి సంసారం కూడా నశించిపోతుంది" అంటూ ఫలశృతిని కృప చేసి ఈ తి.మొ.ని ముగించారు స్వామి నమ్మాళ్వార్లు.

10. వారిక్కొణ్డు। ఉన్నై విழுజ్గువన్కాణిలెన్ఱు।
ఆర్వుఱ్ఱ ఎన్నై ఒழிయ। ఎన్నిల్మున్నమ్
పారిత్తు। తానెన్నై। ముఱ్ఱప్పరుగినాన్।
కారొక్కుం। కాట్కరైయప్పన్ కడియనే॥

తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం






సంసారం




9-6-11

*11. కడియనాయ్। కఞ్జనైక్కొన్ఱ పిరాన్ తన్నై।
కొడిమదిళ్ తెన్ కురుకూర్। చ్చడకోపన్ శొల్।
వడివమై ఆయిరత్తు। ఇప్పత్తినాల్ శన్మమ్
ముడివెయ్ది। నాశఙ్గణ్డీర్ గళ్। ఎంగానలే॥





యతిరాజనాథవల్లి గోష్ఠి
9-7
ఎఙ్గానల్
9-7
ఎఙ్గానల్




**BOMMALA NALAYIRAM**

**THIRUVAIMOZHI 9-7**
**ENGANAL**






# DASOHAM



**తాత్పర్యం
అనుగ్రహించిన
పద్మజ గారికి
దాసోహం**



**PICS CREDIT
ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR**

**THIRUVAIMOZHI 9-7 ENGANAL** | **AVATHARIKA PASURAM 1**




**19-10-2023**

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

తి.మొ.(9-7) ఎజ్ఞానల్ అవతారిక: "ఈ తి.మొ.లో స్వామి నమ్మాళ్వార్లు సౌందర్య మార్దవ గుణసంపన్నుడైన సర్వేశ్వరుని ప్రత్యక్షంగా సేవించాలని ఆశపడి అది నెరవేరకపోవుటచే పిరాట్టి అవస్థను పొంది, దూరంగా వెళ్ళి చెప్పనవసరం లేకుండా దగ్గరగా 'తిరుమూழிక్కళమ్' అనే దివ్యక్షేత్రంలో వేంచేసి ఉన్న స్వామికి... ఆయన లేనిదే నిలువలేని తమ స్థితిని తెలుపమని సవినయంగా అక్కడి ఉద్యానవనంలో తిరుగాడే కొన్ని పక్షులను ప్రార్థిస్తూ 'తిరుమూழிక్కళనాథన్' కి దూతప్రేషణ చేస్తున్నారు పరాఙ్కుశ నాయిక"

తి.మొ.(9-7-1) పాశురంలో "మన యొక్క సముద్ర తీరమందలి తోపుల మధ్యన ఉన్న ఉప్పుకాలువ యందు ఆహారము వెదుకుతూ ఇక్కడే సుఖంగా ఉన్న ఎర్రని పాదములు కల భవ్యమైన ఓ సారసపక్షీ! 'తిరుమూழிక్కళమ్' అనే దివ్యక్షేత్రంలో నిత్యవాసం చేస్తున్న... తేనెలూరే పుష్ప సహిత తిరుత్తుழாయ్ మాలను తన కిరీటమందు ధరించిన కుంభనర్తకుడైన మన స్వామికి నా దూతగా (వెళ్ళి వచ్చి) నీ బంధువులతో సహా మీ శ్రీపాదములను నా శిరస్సు మీద ఉంచండి" అంటూ తన తిరుమేని సౌందర్యంతో తిరుమూழிక్కళనాథన్ తమను ఎలా వశపరచుకున్నాడో అంతర్లీనంగా చెప్తూనే నారపక్షులతో (ఆచార్యులు అనే అంతరార్థం) దూతప్రేషణ చేస్తున్నారు పరాఙ్కుశ నాయిక.




*! • ÙÊ «u

ÙÊ u1b«d’jÿ'i î/yyÿôÑc«u

- ” < <•t/-”Æz«â ? x zr'•§gïi§Ê" æ°œÊm

* ?’-*'ù àŸ• ïïyïÈË üt/‘yæJ Z:Z«@Üi 38g’

**ADIVEN NAMBURU SIRISHA RAMANU3A DASI GUNTUR**


## PASURAM 2,3 — THIRUVAIMOZHI 9-7 ENGANAL




2. నుమరోడుమ్ పిరియాదే। నీరుమ్ నుమ్ శేవలుమాయ్।
అమర్ కాదల్ కురుకినజ్గాళ్। మూళిక్కళత్తుఱైయుమ్।
ఎమరాలుమ్ పళిప్పుణ్డు। ఇజ్గెన్ తమ్మాల్ ఇళిప్పుణ్డు।
తమరోడు అజ్గు ఉఱైవార్క్కు। తక్కిలమే కేళీరే॥ 38

20-10-2023

తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం







3. తక్కిలమే కేళీర్గళ్। తడమ్ పునర్ వాయ్ ఇరైతేరుమ్।
కొక్కినజ్గాళ్ కురుగినజ్గాళ్। కుళిర్ మూళిక్కళత్తుఱైయుమ్।

అక్కమలత్తు ఇలై పోలుమ్। తిరుమేని అడిగళుక్కే॥


ADIYEN NAMBURU fiIRI3HA RAMANU3A DASI GUNTUR

**THIRUVAIMOZHI 9-7 ENGANAL**

**PASURAM 4,5**







**9-7-4**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

4. తిరుమేనియడిగళుక్కు। త్తీవినైయేన్ విడుతూదాయ్।
తిరుమూళ్రిక్కళమెన్నుమ్। శెళ్రునగర్ వాయ్ అణి ముగిల్ గాళ్।
తిరుమేని అవట్కు అరుళీర్। ఎన్రక్కాల్ ఉమ్మై మ్రత్తన్।
తిరుమేని ఒళి అగ(ర్తి। తెళివిశుమ్బుకడియుమే।

తి.మొ.(9-7-4) పాశురంలో "తిరుమూళ్ళిక్కళము అనే సుందరమైన దివ్యక్షేత్రమందు ఉన్న అందమైన ఓ మేఘములారా! (అక్కడ వేంచేసి ఉన్న) దివ్యమఙ్గళ విగ్రహము కలిగి స్వామియైన ఆ శ్రియఃపతికి క్రూరపాపినైన నా చేత పంపబడిన దూతలై వెళ్ళి, 'నీ తిరుమేనిని ఆమెకు అనుగ్రహించండి' అని చెప్పుట చేత మిమ్మల్ని, మీ శరీరపు కాంతిని పోగొట్టి, నిర్మలమైన ఆకాశం నుండి వెళ్ళగొట్టునా!?" అంటూ ఆ తిరుమూళ్ళిక్కళనాథన్ మీకు గొప్పతనమే (పరమపదమే) కలిగిస్తాడు కానీ చెడు చేయడు అని మేఘసమూహానికి నచ్చ చెప్పి దూతలుగా పంపుతున్నారు ఆళ్వారునాయిక.

తి.మొ.(9-7-5) పాశురంలో తాము పిలిస్తే వస్తాడోరాడో అని సందేహిస్తున్న మేఘములతో... "నిర్మలమైన ఆకాశమందు వడివడిగా సంచరిస్తూ అగ్నిచక్రము వలె మెరుపులతో ప్రకాశించే ఓ అందమైన మేఘములారా! తిరుమూళ్ళిక్కళము అనే దివ్యక్షేత్రమందు నిత్యవాసం చేస్తున్న దివ్యతేజోరూపుడు, పరమాకాశమైన పరమపదమును విభూతిగా కల అదే స్వామి క్రూరపాపినైన నా హృదయమందు కూడా నిత్యవాసం చేస్తున్నాడు (కనుక మీరు నిర్భయంగా, నిస్సందేహంగా వెళ్ళి) తుంపరలు వెదజల్లే తేనెలతో కూడిన కేశపాశము కల ఆ తిరుమూళ్ళిక్కళనాథన్ కి నా దూతవాక్యమును చెప్పండి" అంటూ తమ మానసచోరుడు తానే ప్రేమతో రావలసి ఉండగా ఇలా కబురు పెట్టవలసి వచ్చిందే అని చింతిస్తూ, తమను తాము పాపాత్మురాలిగా అభివర్ణిస్తున్నారు పరాఙ్కుశ నాయిక.


**20-10-2023**

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**







**9-7-5**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





5. తెళివిశుమ్బు కడిదోడి। త్తీవళైత్తు మిన్నిలగుమ్।
ఒళిముగిల్ కాళ్। తిరుమూళ్రిక్కళత్తు ఉఱైయుమ్ ఒణ్ శుడర్క్కు।
తెళివిశుమ్బు తిరునాడా। త్తీవినైయేన్ మనత్తుఱైయుమ్।
తుళి వార్గళ్ కుళ్రలార్క్కు। ఎన్ తూదురైత్తల్ శెప్పుమినే॥ 3851

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

# THIRUVAIMOZHI 9-7 ENGANAL

## PASURAM 6, 7, 8




6. తూదురైత్తల్ శెప్పుమిన్ గళ్ తూమొழிవాయ్ వణ్డినంగాళ్
పోదిరైత్తు మదునుగరుమ్ పొழிల్ మూழிక్కళత్తురైయుమ్
మాదరై తమ్ మార్ వగత్తే వైత్తార్కు ఎన్ వాయ్ మాற్రమ్
తూదురైత్తల్ శెప్పుదిరేల్ శుడర్ వళైయుమ్ కలైయుమే॥

# 21-10-2023

తి.మొ.(9-7-8) పాశురంలో "విశాలమైన తోటలలో ఆహారాన్ని వెతుక్కొని మనసుకు ఆహ్లాదం కలిగేలా కలసి ఉన్న ఓ తుమ్మెదలారా! ఓ చిన్న తుమ్మెదలారా (కందిరీగలారా)! దట్టమైన దృఢమైన ప్రాకారములతో పరివేష్టితమైన తిరుమూழிక్కళమనే దివ్యక్షేత్రమందు నిత్యవాసం చేయుచున్నవాడు, అతసీ పుష్పము వంటి సుకుమారమైన దివ్యతిరుమేని కలవాడు, అందమైన తిరుత్తుழாయి మాలను తన కిరీటమందు ధరించినవాడు అయిన తిరుమూழிక్కళనాథన్ కి నా నిమిత్తమై ఒక మాట చెప్పండి" అంటున్నారు నాయిక.


ఆచార్యులతో మాట్లాడేటప్పుడు ఎలా మాట్లాడాలి?!

తి.మొ.(9-7-6) పాశురంలో "మధురమైన ధ్వని చేసే తుమ్మెదలారా! ఝుంకారనాదం చేస్తూ పుష్పాలలో తేనెను పానం చేయుటకు తగిన తోటలు కల తిరుమూழிక్కళమనే దివ్యక్షేత్రమందు నిత్యవాసం చేయుచున్నవాడు, శ్రీదేవిని తన వక్షస్థలమందే ధరించినవాడు అయిన ఆ మాధవునికి నా మాటగా దూతవాక్యాన్ని (సందేశాన్ని) చెప్పిన యెడల ప్రకాశించే (నా యొక్క) కంకణములు, వస్త్రముల (తన విరహ కారణంగా ప్రస్తుతం జారియిన) తీరును చెప్పండి" అంటూ లక్ష్మీదేవి(మధురవేణి నాచ్చియార్) సహిత తిరుమూழிక్కళనాథన్ కి తుమ్మెదలతో రాయబారం పంపుతున్నారు పరాఙ్కుశ నాయిక.
తి.మొ.(9-7-7) పాశురంలో "విశాలమైన తోటలలో విహరించే ఓ కురుకపక్షులారా!ఉజ్వలమైన నా కంకణములు వస్త్రములు అపహరించి క్రూరపాపియైన నా భుజములను విశ్లేషించినవాడు, అంతటా వ్యాపించిన కీర్తి కలవాడు, తిరుమూழிక్కళమనే దివ్యక్షేత్రమందు నిత్యవాసం చేయుచున్నవాడు, పుణ్డరీకాక్షుడు, ప్రకాశవంతమైన పగడము వంటి తిరుఅధరములు కలవాడు అయిన ఆ స్వామిని చూసి ఒక్కరోజు నాకోసం ఒక్క మంచి మాటను చెప్పండి" అంటూ ఆ స్వామికి అపకీర్తి వచ్చే విధంగా తమను ఎడబాయవద్దని తిరుమూழிక్కళనాథన్ కి తెలుపమని నీటికోళ్ళని సవినయంగా ప్రార్థిస్తున్నారు ఆళ్వారునాయిక.




**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

7. శుడర్ వళైయుమ్ కలైయుమ్ కొణ్డు అరువినైయేన్ తోళ్ తుఱన్ద
పడర్ పుగழான్ తిరుమూழிక్కళత్తురైయుమ్ పఙ్గయక్కణ్
శుడర్ పవళ వాయనై కణ్డు ఒరునాళ్ ఓర్ తూయ్మాற్రమ్
పడర్ పొழிల్ వాయ్ కురుగినంగాళ్ ఎనక్కొన్ఱు పణియీరే॥ 3853




**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

8. ఎనక్కొన్ఱు పణియీర్ గళ్ ఇరుమ్ పొழிల్ వాయ్ ఇరైతేర్న్దు
మనక్కు ఇన్బమ్పడ మేవుమ్ వణ్డినంగాళ్ తుమ్బికాళ్
కనక్కొళ్ తిణ్మదిళ్ పుడై శూழ் తిరుమూழிక్కళత్తురైయుమ్
పునక్కొళ్ కాయామేని పూన్దుழாయ్ ముడియార్క్కే॥ 3854

**THIRUVAIMOZHI 9-7**
**ENGANAL**

# PASURAM 9,10,11






**9-7-9**


9. పూన్దుழாయ్ ముడియార్క్కు। పొన్నாழి క్కైయార్క్కు।
ఏన్దునీర్ ఇళమ్ కురుగే। తిరుమూழிక్కళత్తార్క్కు।
ఏన్దుపూణ్ ములై పయన్దు। ఎన్నిణైమలర్కణ్ నీర్ తదుమ్బ।
తామ్ తమ్మైక్కొణ్డు అకల్తల్। తకవన్ఱెన్ఱు ఉరైయీరే॥ 3855

**25-10-2023**

పరమాత్మ నుండి ఎన్నటికీ ఎడబాయకుండా ఉండాలంటే ఏమి చెయ్యాలి?!

తి.మొ.(9-7-9) పాశురంలో "(పక్షులు) మునగకుండా తేలియాడే విధంగా చేస్తున్న నీటియందు సంచరిస్తున్న ఓ చిన్న కురుకపక్షీ (నీటికోడీ)! అందమైన తిరుత్తుழாయి మాలతో అలంకరింపబడిన కిరీటము కలవాడు, స్పృహణీయమైన సుదర్శన చక్రమును శ్రీహస్తమునందు ధరించినవాడు, తిరుమూழிక్కళమందు వేంచేసి ఉన్న స్వామి వద్దకు వెళ్ళి... ఆభరణములు ధరించిన నా స్తనములు వివర్ణమై పుష్పద్వయం వంటి నా ఇరునేత్రములు కన్నీరు నిండేలా తమను తాము తీసుకొనిపోవుట (స్వామి తిరుమేని దాసులకై ఉండగా, దానిని తీసుకుపోవుట) అనగా విశ్లేషించుట వారి దయాగుణమునకు తగినది కాదు అని చెప్పండి" అంటూ తిరుమూழிక్కళనాథన్ కి దూతప్రేషణ చేస్తున్నారు పరాఙ్ముకశనాయిక.

తి.మొ.(9-7-10) పాశురంలో "విశాలమైన నీటిలో ఆహారము వెతుకుతూ మిక్కిలి ఆనందంతో అమరిఉన్న మందగమనము కల ఓ హంసలారా! నా తిరుమేని మిక్కిలి కృశించి, మొలనూలు జారిపోయి, నా (ఆత్మ)స్వరూపము కూడా నశించక మునుపే తిరుమూழிక్కళమందు వేంచేసి ఉన్న స్వామికి (నన్నిలా బాధపెట్టడం తనకు) యుక్తము కాదని చెప్పండి" అంటూ దుఃఖిస్తున్నారు ఆళ్వారు నాయిక.

Thiru MoozhikkaLam, Sri MoozhikalathAn

**9-7-10**





**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

తి.మొ.(9-7-11) పాశురంలో "నిరంతరముగా తిరుమూழிక్కళమందు నిత్యవాసం చేస్తున్న నిరవధిక తేజోరూపుడైన 'శ్రీసూక్తినాథన్' విషయమై, వానిని (మానసికంగా)విశ్లేషించని అందమైన.. ముగ్ధమనోహరమైన.. చిలుకపలుకల వంటి మాటలు కల పిరాట్టి (ఆళ్వారు నాయిక) (ప్రత్యక్ష దర్శనం లేక) విశ్లేషదుఃఖంతో సాయించిన శ్రీసూక్తులను ఏ కొరతా లేనివారైన సుందరమైన తిరుకురుకాపురికి స్వామియైన శ్రీమత్ శఠకోపమునులు (నాయికగా తామే)అనుభవించి అనుగ్రహించిన వెయ్యిపాశురాలలో ఈ పది పాశురాలు భగవద్విశ్లేషము అనే వ్యాధిని పోగొట్టును" అంటూ ఫలశృతిని కృప చేసి ఈ తి.మొ.ని ముగించారు స్వామి నమ్మాళ్వార్లు.

10. తకవన్ఱెన్ఱురైయీర్ గళ్। తడమ్ పునల్వాయ్ ఇరైతేర్న్దు।
మిగ ఇన్బమ్ పడమేవుమ్। మెన్నడైయ అన్నంగాళ్।
మిక మేని మెలివెయ్ది। మేకలైయుమ్ ఈడழிన్దు। ఎన్
అగమేని ఒழிయామే। తిరుమూழிక్కళత్తార్ క్కే॥

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం




Thiru MoozhikkaLam, Sri MoozhikalathAn




**9-7-11**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



*11. ఒழிవిన్ఱి తిరుమూழிక్కళత్తుఱైయుమ్। ఒణ్ శుడరై।
ఒழிవిల్లా అణి మழలై। క్కిళిమొழிయాళ్ అలఱ్ఱియ శొల్।
వழுవిల్లా వణ్ కురుకూర్। చ్చడకోపన్ వాయ్న్దురైత్త।
అழிవిల్లా ఆయిరత్తిప్పత్తుమ్। నోయ్ అఱుక్కుమే॥




# 9-8 అఱుక్కుమ్

9-8 అఱుక్కుమ్





**BOMMALA NALAYIRAM**



**9-8 ARUKKUMVINAI**






తాత్పర్యం
అనుగ్రహించిన
పద్మజ గారికి
దాసోహం

RAMANUJA




# THIRUVAIMOZHI 9-8 ARUKKUMVINAI

# AVATHARIKA PASURAM 1, 2










ARUKKUMVINAI



## 9-8 AVATHARIKA


లక్ష్మణుని సేవ కంటే ఆళ్వార్ల కైంకర్యమే గొప్పా!!!
ఒక్కొక్క పాపానికి ఒక్కొక్క ప్రాయశ్చిత్తం చేయవలసిన అవసరం లేకుండా అన్ని పాపాలను ఒకేసారి పోగొట్టేది ఎవరో తెలుసా!?

తి.మొ.(9-8) అఱుక్కుమ్ వినై అవతారిక: "గత తి.మొ.లో పరాఙ్కుశ నాయిక పంపిన దూతలైన పక్షులు తిరిగి రాక మునుపే అత్యంత అభినివేశంతో ఆ పరమాత్మను దర్శించాలనే త్వర కలిగిన ఆళ్వార్లు ఆ స్వామి వేంచేసి ఉన్న 'తిరునావాయ్' దివ్యక్షేత్రానికి చేరుకోవాలని సిద్ధమయ్యి, ఆ 'శ్రీమన్నారాయణుని' ఎప్పటికి సేవించి కైంకర్యం చేస్తానో అంటూ ఈ తి.మొ.ని అనుగ్రహించారు. స్వామి ఆళవందార్లు కూడా ప్రాప్యత్వర కారణంగా నిత్యము ఈ తి.మొ.ని సేవించుట చేత దీనిని 'ఆళవందార్ల (పెరియముతలియార్ల) తిరువాయ్మొழி' అని కూడా పిలుస్తారు.
తి.మొ.(9-8-1) పాశురంలో "హృదయమందు ఆ స్వామిని స్థాపించాలనే దృఢ అధ్యవసాయంతో ఉన్న మనసు కలవారి యొక్క సకల విధ పాపములను పోగొట్టునట్టియు మరియు పరిమళభరితమైన చల్లని పూదోటలచే చుట్టబడిన 'తిరునావాయ్' అనే దివ్యక్షేత్రమును పొందుటకు పాపినైన నాకు ఉపాయమున్నదా!" అంటూ దుఃఖిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(9-8-2) పాశురంలో "తీగవంటి అందమైన నడుము కలదై కమలవాసిని అయిన పిరాట్టికి వల్లభుడును, తీక్షణమైన వేలాయుధం వంటి విశాలమైన తిరునేత్రములు ఆత్మగుణములు కల నప్పిన్నైపిరాట్టికి వల్లభుడును, అపరిచ్ఛిన్న మహిమను కలవాడైన శ్రీమన్నారాయణుడు నిత్యవాసము చేయుచున్న, తోటలచే పరివేష్ఠితమైన తిరునావాయ్ దివ్యక్షేత్రమును దాసుడనైన నేను ఎన్నడు పొందెదనో!" అంటూ పరితపిస్తున్నారు ఆళ్వార్లు.




9-8-1




*1. అఱుక్కుం వినైయాయిన। ఆగత్తు అవనై।
నిఱుత్తుమనత్తొన్ఱియ। శిన్దైయినార్ క్కు।
వెఱిత్తణ్మలర్ చ్చోలైగళ్ శూழ்। తిరునావాయ్।
కుఱుక్కుంవగై ఉణ్డుకొలో। కొడియేఱ్కే

# 26-10-2023






ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



9-8-2



తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం

2. కొడియేరిడై। క్కోగనగత్తవళ్ కేళ్వన్।
వడివేల్తడఙ్గణ్। మడప్పిన్నై మణాళన్।
నెడియానుఱైచ్చోలైగళ్ శూழ்। తిరునావాయ్।
అడియేననుగప్పెఱునాళ్। యవైకొలో

THIRUVAIMOZHI 9-8
ARUKKUMVINAI

# PASURAM 3,4

## 27-10-2023




9-8-3

3. ఎవైకొల్ అణుకప్పెఱునాళ్। ఎన్రెప్పోదుం।
కవైయిల్మనమిన్ఱి। కణ్ణీర్గళ్ కలుழ వన్।
నవై యిల్తిరునారణన్ శేర్। తిరునావాయ్।
అవైయుళ్ పుగలావదు। ఓర్ నాళఱియేనే॥

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

అమ్మనీ వదలలేము, ఆ ఊరినీ వదలలేము!
విదేశాలలో ఉన్న బిడ్డ స్వదేశం దగ్గరయ్యే కొద్దీ అమ్మను తలచుకొన్న విధంగా ఉంది ఆళ్వార్ల స్థితి!

తి.మొ.(9-8-3)పాశురంలో "(తిరునావాయ్ దివ్యక్షేత్రాన్ని) చేరే దినములు ఎన్నడో అంటూ ఎల్లప్పుడూ అదే ఆలోచిస్తూ మరే ఇతర విషయంపై మనస్సు పోనివ్వక (ఏకాగ్రచిత్తుడనై) కన్నీరు ప్రవహించేలా దుఃఖిస్తూ... (దుర్లభత్వము అనే) దోషము లేని శ్రీమన్నారాయణుడు చేరి ఉన్న తిరునావాయ్ దివ్యక్షేత్రమందు గోష్ఠిలో ప్రవేశించే ఆ సాటిలేని రోజు ఎప్పుడో ఎరుగకున్నాను" అంటూ దిగులు పడుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-8-4)పాశురంలో "పొడవై చుట్టూ వ్యాపించి ఉన్న పుష్పాల తోటలచే పరివేష్ఠితమైన తిరునావాయ్ దివ్యక్షేత్రమందున్నవాడు, మత్స్యములను పోలిన విశాలమైన తిరునేత్రములును ఆత్మగుణపూర్తియును కల నప్పిన్నైపిరాట్టికి వల్లభుడును అయిన ఓ స్వామీ! నేను కూడా నిరంతర కైంకర్యం చేయుటకు సిద్ధమయ్యాను, నాకు ఆ భాగ్యం లభించే రోజు ఎప్పుడో తెలియకున్నాను" అంటూ యావదాత్మభావి సంబంధం ఉన్నంత వరకు ఆ దివ్యదంపతులకు కైంకర్యం చేయాలనే తమ అభిలాషను వ్యక్తపరుస్తూ దుఃఖిస్తున్నారు ఆళ్వార్లు.














9-8-4

4. నాళేలఱియేన్। ఎనక్కుళ్ళన। నానుమ్
మీళా అడిమై। ప్పణి శెయ్యప్పుకున్దేన్।
నీళార్మలర్ శోలైకళ్ శూழ்। తిరునావాయ్।
వాళేయ్ తడఙ్గణ్। మడప్పిన్నై మణాళా॥

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

**THIRUVAIMOZHI 9-8 ARUKKUMVINAI**

# PASURAM 5,6

తి.మొ.(9-8-5)పాశురంలో "కమలవాసిని అయిన లక్ష్మీదేవికి, భూదేవికి కూడా నాథుడును, లోకమందలి ప్రాణులకు దేవతలకు అందరికీ నిర్వాహకుడును, శ్రీవైకుణ్ఠనాథుడును అయిన స్వామి ఆదరంతో నిత్యవాసం చేస్తున్న తిరునావాయ్ దివ్యక్షేత్రమును కనులారా సేవించి ఇక్కడే ఆనందించుట ఎన్నడో!" అంటూ నిత్యసూరుల నిరతిశయ ఆనందాన్ని ఈ లీలావిభూతిలోనే పొందాలనే తమ కోరికను వెలిబుచ్చుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(9-8-6)పాశురంలో "తుమ్మెదలతో నిండిన పూదోటలచే చుట్టబడిన తిరునావాయ్ దివ్యక్షేత్రమందు ఆదరంతో నిత్యవాసం చేస్తున్న మా గోపాలస్వామీ! విషయాంతర సంబంధం లేకుండా నీకే దాసుడనైన నా నేత్రములు ఇక్కడే నిన్ను నిరంతరంగా సేవించి సంతోషించేది ఎన్నడో కదా!?" అంటూ పరితపిస్తున్నారు ఆళ్వార్లు.

12:25 PM




5. మణాళన్మలర్మఙ్గైక్కుమ్। మణ్మడన్దైక్కుమ్।
కణ్ణాళన్। ఉలకత్తుయిర్ తేవర్ కట్కెల్లామ్।
విణ్ణాళన్విరుమ్బి ఉఱైయుం। తిరునావాయ్।
కణ్ణారకళిక్కిన్ఱదు। ఇఙ్గెన్ఱుకొల్ కణ్డే॥

**27-10-2023**

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం








**9-8-6**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**





6. కణ్డేకళిక్కిన్ఱదు। ఇఙ్గెన్ఱు కొల్ కణ్గళ్।
తొణ్డే ఉనక్కాయ్ ఒழிన్దేన్। తురిశిన్ఱి।
వణ్డార్ మలర్ శోలై కళ్ శూழ் । తిరునావాయ్।
కొణ్డే ఉఱైగిన్ఱ। ఎం కోవలర్కోవే॥

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**




7. కోవాకియ। మావలియై నిలంకొణ్డాయ్
తేవాశురంశెర్రవనే। తిరుమాలే।
నావాయులైగిన్ర। ఎన్ నారణనమ్బీ।
ఆవా అడియాన్। ఇవనెన్రరుళాయే॥




8. అరుళా దొழிవాయ్। అరుళ్ శెయ్దు। అడియేనై
పొరుళాక్కి। ఉన్పొన్నడిక్కీழ் పుగవైప్పాయ్।
మరుళేయిన్రి। ఉన్నై ఎన్నెఞ్జత్తిరుత్తుమ్।
తెరుళేతరు। తెన్ తిరునావాయెన్ తేవే॥

"అడియేన్" అని ఎందుకు అనాలి? నిత్యసూరుల కంటే గొప్పవారు ఎవరో తెలుసా!?

తి.మొ.(9-8-7)పాశురంలో "రాజైన మహాబలి నుండి (యాచించి) భూమిని పరిగ్రహించిన వాడవు, దేవాసుర సంగ్రామమందు శత్రువులను సంహరించినవాడవు, శ్రియఃపతివి, తిరునావాయ్ దివ్యక్షేత్రమందు నిత్యవాసము చేయువాడవు, పూర్ణుడవైన నా శ్రీమన్నారాయణా! అయ్యో ఈ ఆళ్వారు మన దాసులు అని అనుగ్రహించవయ్యా స్వామీ!" అంటూ ప్రార్థిస్తున్నారు అనన్యగతికులైన స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-8-8)పాశురంలో "అందమైన తిరునావాయ్ దివ్యక్షేత్రమందున్న నా స్వామీ! నీవు అనుగ్రహించక పోయినా సరే, కృప చేసి దాసుని ఒక వస్తువుగా చేసి స్పృహణీయమైన బంగారము వంటి నీ తిరువడిగళ్ళ వద్ద ప్రవేశింప చేసినా సరే లేదా అజ్ఞానము లేకుండా నిన్ను నా హృదయమందు కొలువుంచుకునే జ్ఞానమైనా అనుగ్రహించు" అంటూ విన్నవిస్తున్నారు ఆళ్వార్లు.
తి.మొ.(9-8-9)పాశురంలో "దేవతలకు మునులకు ఎన్నడూ దర్శించుటకు దుర్లభమైనవాడు, బ్రహ్మరుద్రేంద్రాదులు ముగ్గురికీ కారణభూతుడు, సాటిలేని ముల్లోకాలను ఏలువాడు అయిన సర్వేశ్వరుడు ఆదరంతో నిత్యవాసం చేయుచున్న తిరునావాయ్ దివ్యక్షేత్రాన్ని ఇకపై పొందే భాగ్యవంతులు ఎవరో!?" అంటూ తామెంతగా ప్రార్థేయపడినా శ్రీమన్నారాయణుడు దర్శనమివ్వక పోయేసరికి, తాము అంతమైన పిదప స్వామిని సేవించేవారెవరో అంటూ నిరాశపడుతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం
28-10-2023




9. తేవర్ మునివర్క్కు। ఎన్రుం కాణ్డఱ్కరియన్।
మూవర్ముదల్వన్। ఒరుమూవులగాళి।
తేవన్ విరుమ్బి ఉఱైయుం। తిరునావాయ్।
యావరణుకప్పెఱువార్। ఇని అన్దో॥

**THIRUVAIMOZHI 9-8**
**ARUKKUMVINAI**

# PASURAM 10,11




**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



**9-8-10**



మనం కింద పడితే అమ్మా! అంటాము, మరి ఆళ్వార్లు ఏమంటారు? ఇంతకూ ఆ పరమాత్మను పొందే ఆ భాగ్యవంతులు ఎవరై ఉంటారు?


తి.మొ.(9-8-10)పాశురంలో "గుత్తులుగా కల పూదోటలచే పరివేష్టితమైన తిరునావాయ్ దివ్యక్షేత్రమందు (పరమపదం నుండి) వచ్చి నిత్యవాసం చేస్తున్న శ్లాఘ్యమైన నీలమణి వంటి కాంతి కల ఓ నా స్వామీ! అయ్యో, నిన్ను పొందదగిన రోజెన్నడో అని మనసు కలత పడి శ్రియఃపతీ! అని పిలుస్తున్నాను" అంటూ శ్రీమన్నారాయణుని దర్శించలేక శిథిలమైన మనసుతో మొరపెట్టుకుంటున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(9-8-11)పాశురంలో "వివిధ వర్ణాల మణులతో కూడిన మేడలు క విలక్షణమైన తిరునావాయ్ దివ్యక్షేత్రమందున్న శ్రీమన్నారాయణుని విషయమై దృఢమైన అందమైన ప్రాకారములు కల దక్షిణదిక్కున ఉన్న ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన గాన పరిపూర్ణమైన ద్రావిడరూపమైన వేయి పాశురములలో ఈ పది పాశురములు సేవించినవారు ఈ భువిపై శ్రీవైష్ణవ సంపదను అనుభవించడమే కాక, మల్లె పరిమళము మొదలగు సమస్త గంధములన (సర్వగంధుడైన శ్రీవైకుణ్ఠనాథుని) అనుభవించెదరు" అంటూ ఐహికాముష్మిక సకల భోగములను అనుభవిస్తారని ఫలశృతిని కృప చేసి ఈ తి.మొ.ని ముగిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

10. అన్దో అణుగప్పెరునాళ్। ఎన్ఱు ఎప్పోదుమ్।
శిన్నైకలజ్గి। తిరుమాలెన్ఱ ఴైప్పున్।
కొన్దార్మలర్ చ్చోలైగళ్ శూఴ్। తిరునావాయ్।
వన్దే ఉఱైగిన్ఱ। ఎమ్మామణివణ్ణా॥

## 30-10-2023








**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**శ్రీ వైష్ణవ సంపద**

**9-8-11**



*11. వణ్ణం మణిమాడ। నన్నా వాయుళ్ళానై।
తిణ్ణం మదిళ్। తెన్కురుకూర్ చ్చడకోపన్।
పణ్ణార్ తమిఴ్। ఆయిరత్తి పత్తుం వల్లార్।
మణ్ణాణ్డు। మణఙ్కమఴ్వార్ మల్లికైయే॥

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**










ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్,
ఆచార్య తిరువడిగళే శరణమ్

**PALLANDU PALLANDU**
**LAKSHMANA GARU**







9-9
మల్లికై

9-9
మల్లికై



**BOMMALA NALAYIRAM**



**9-9 MALLIKAI**







**దాసోహం**



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**



# THIRUVAIMOZHI 9-9 MALLIKAI

# AVATHARIKA PASURAM 1, 2



MALLIKAI

9-9 AVATHARIKA

అంతమంది పడ్డ బాధను, ఆళ్వార్లు ఒక్కరే పడుతున్నారు!!! ఏమి బాధ? ఎవరందరూ?

తి.మొ.(9-9) మల్లిక్తై అవతారిక: "గత తి.మొ.లో తిరునావాయ్ దివ్యక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీమన్నారాయణుని సేవించాలని ఆశపడి, విఫలమై అత్యంత ప్రీతి, అభినివేశం చేత పిరాట్టి అవస్థను పొందినవారై,... ఆనాడు తిరువాయ్ ప్పాడిలో గోధూళివేళ శ్రీకృష్ణపరమాత్మకై వేచి ఉండి, విరహ వేదనను అనుభవించిన గోపికల వలె పరాఙ్కుశ నాయికగా కృష్ణస్వామి రాకకై ఎదురుచూస్తూ... మల్లెలు, చందనము, కుఱింజిరాగము, వీణాగానము, మలయమారుతము, మొదలైన కృష్ణాగమన సూచనలు తమను మరింతగా విరహవేదనకు గురిచేస్తున్నాయి అని ఈ తి.మొ.లో నాయిక బాధపడుతున్నారు"

తి.మొ.(9-9-1)పాశురంలో "మల్లెల పరిమళము కల మలయమారుతం నన్ను చీల్చివేస్తున్నది, అందమైన కుఱింజిరాగము తొలిచేస్తున్నది, సూర్యాస్తమయ సంధ్యాకాలం మోహపడేలా చేస్తున్నది, ఎర్రని విలక్షణమైన మేఘములు నరికేస్తున్నాయి; వికసించిన అందమైన తామరలు పోలిన తిరునేత్రములు కల మా స్వామి, గోపశ్రేష్ఠుడు, సింహము వంటి పరాక్రమవంతుడు, ఆశ్చర్యభూతుడు అయిన శ్రీకృష్ణ స్వామి సంశ్లేషించిన ఈ స్తనములు, భుజములతో ఒంటరినైన నేను ఎక్కడికి వెళ్ళాలో తెలియడం లేదు" అంటూ సంధ్యాకాలం, మలయమారుతం ఇత్యాది తమను బాధిస్తున్నాయంటున్నారు పరాఙ్కుశ నాయిక.



ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

9-9-1

తి.మొ.(9-9-2)పాశురంలో "(వృషభముల మెడలయందు) శబ్దిస్తున్న గంటలు, మలయమారుతము, వేణునాదము, పగటిని చీలుస్తున్న సంధ్యాకాలము, అందమైన చందనము, పంచమమనే రాగము, ముల్లపుష్పము, చల్లని ప్రాతఃకాలపు గాలి (సాయంత్రపు గాలితో కలిసిపోయి) అన్నీ కలిసి బాధిస్తుంటే ఒంటరినైన నేను ఎక్కడికి వెళ్ళాలో తెలియడం లేదు; విశాలమైన ఈ భూమిని సృజించి, (అణ్డభిత్తి నుండి) విడదీసి, (ప్రళయసమయంలో) ఆరగించి, (ప్రళయానంతరం) బయల్పరచి, (మహాబలి నుండి యాచించి) కొలిచి, సమస్త విధములుగా రక్షిస్తున్న గోపాలుడు, ఆశ్చర్యచేష్టితములు చేసేవాడు, యుద్ధరంగంలో అసురులకు మృత్యువైన శ్రీకృష్ణస్వామి రాడు, మరిక నన్ను ఈ వస్తువుల నుండి రక్షించే విధమేమి?" అంటూ జగద్రక్షకుడైన శ్రీకృష్ణపరమాత్మే రాకపోవుట చేత తమను ఇక రక్షించేవారెవరు అంటూ వాపోతున్నారు పరాఙ్కుశ నాయిక.

*1. మల్లిగై కమழ் తెన్దల్ ఈరుమాలో। వణ్ కుఱిఞ్జియిశై తవరుమాలో।
శెల్‌కదిర్ మాలై యుం మయక్కుమాలో। శెక్కర్‌నల్ మేకఙ్గళ్ శిదైక్కు మాలో।
అల్లి అమ్ తామరైకణ్ణనెమ్మాన్। ఆయర్ కళే అఱియేఱు ఎమ్మాయోన్।
పుల్లియముళైగళుమ్ తోళుఙ్గ్గాణ్ణు। పుగలిడమ్ అఱిగిలమ్ తమియమాలో॥ 3869

# 31-10-2023



VARAHA

9-9-2

2. పుకలిడమఱిగిలమ్ తమియమాలో। పులమ్బుఱు మణి తెన్దల్ ఆమ్బలాలో।
పకలడు మాలై వణ్ శాన్దమాలో। పఞ్జమమ్ ముల్లై తణ్ వాడైయాలో।
అగలిడమ్ పడైత్తి డన్దుణ్డు మిழ்న్దళన్దు। ఎఙ్గుమళిక్కిన్ఱ ఆయన్ మాయోన్।
ఇకలిడత్త శురర్‌గళ్ కూఱ్ఱంవారాన్। ఇని ఇరున్దెన్ను యిర్ కాక్కుమాఱెన్॥ 3870

# తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం

**THIRUVAIMOZHI 9-9**
**MALLIKAI**

# PASURAM 3,4,5

9-9-3










కనులు మూసినా తెరిచినా, ఆ కృష్ణయ్య తలపులే! మరి ఇప్పుడు నాయిక పరిస్థితి ఏమిటి!?

తి.మొ.(9-9-3)పాశురంలో "బిగుతైన స్తనద్వయం (పరభక్తి-పరజ్ఞానాలు) మృదువయే విధంగా, సన్నని నడుము (భగవద్వ్యతిరిక్త విషయ వైరాగ్యం)వణికే విధంగా, విశ్లేషంలో దుఃఖాన్ని కలిగించే విధంగా నాతో కలసి, శరీరంతో చేరి ఉండి, తర్వాత నన్ను విడచి వదిలేసి, దూరమైన కృష్ణయ్య... వంచకుడు, అద్వితీయమైన లేతసింహము వంటివాడు, వ్యామోహశీలి (ఆశ్చర్యచేష్టితుడు) అయిన నా స్వామి రాకపోగా... ఆ స్వామి యొక్క తామరలను పోలిన తిరునేత్రములు, ఎర్రని తిరుఅధరములు, శ్యామలమైన చల్లని విశాలమైన కేశపాశములు, నాలుగు భుజములు పాపినైన నా మనసునందు ఉండి బద్ధలు చేస్తున్నాయి, ఇకనుండి నా ఈ ప్రాణాన్ని ఎలా కాపాడాలి?" అంటూ తమ లోపలనున్న భగవత్సౌందర్యం తమను మరింతగా బాధిస్తుంది అంటున్నారు నాయిక.

3. ఇనిఇరున్దెన్ను యిర్ కాక్కుమాఱెన్। ఇణైయములై నముగ నుణ్ ఇడైనుడఙ్గ।
తునిఇరుమ్ కలవిశెయ్ దాగమ్ తోయ్న్దు। తుఱన్దెమ్మై ఇట్టగల్ కణ్ణన్ కళ్వన్।
తని ఇళమ్ శిఙ్గమ్ ఎమ్ మాయన్ వారాన్। తామరైక్కణ్ణుంశెవ్వాయుమ్। నీల
ప్పని ఇరుమ్ కుழల్ గళుమ్ నాన్గుతోళుం। పావియేన్ మనత్తేని న్ఱీరుమాలో॥ 3871

# 1-11-2023










9-9-4


ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


తి.మొ.(9-9-4)పాశురంలో "ప్రాతఃకాలపు గాలి పాపినైన నా మనసున నిలచి చీలుస్తున్నది; చల్లని ఈ ఉత్తరపు గాలి మండుతున్న గాలి అయినది; ఆశపడ తగిన చల్లని చంద్రుడు వేడిమి కల చంద్రుడయ్యాడు; మృదువైన పూలపాన్పు కూడా వేడిపాన్పుగా మారింది; అందమైన రెక్కలు కల గరుడాళ్వార్లని వాహనంగా కల సర్వేశ్వరుడు అనే తుమ్మెద చేత అనుభవింపబడిన నా స్త్రీత్వము అనే అందమైన పుష్పము ఈ విధముగా (శిథిలము) అయింది; ఈ చేష్టలన్నీ నా ఆత్మ భరింపరానివిగా ఉన్నాయి, కనీసం నా మనసు కూడా నాకు తోడుగా లేదే అయ్యో!" అంటూ తమలోపల బాధపెట్టే స్వామి సౌందర్యమే కాక బయట ఉన్న పదార్థాలన్నీ కూడా స్వామినే గుర్తు చేసి, తమ సహజత్వానికి వ్యతిరిక్తంగా మారి మరీ బాధపెడుతున్నాయి అంటూ పరితపిస్తున్నారు పరాఙ్ముఖ నాయిక.
తి.మొ.(9-9-5)పాశురంలో "అయ్యో! నా మనసు కూడా నాకు సహాయంగా లేదు, ఆవులు తమ కొట్టములో ప్రవేశించే సంధ్యాసమయము కూడా (గోధూళి వేళ) అయింది; మన గోవిందుని మనసేమో పాషాణమైనది; వాని యొక్క మధురమైన (క్రూరమైన) వేణుగానము నన్ను చీలుస్తున్నది; నాకు సహాయభూతులు అని అనుకునే చెలులు కూడా నాకంటే ముందుగానే ఆ కృష్ణయ్యకి చెందినవారై (మోహపడి) పోయారు, ఆ శ్రీకృష్ణస్వామి అనుగ్రహం లభించుట దుర్లభమై పోయింది, ఇక నా ప్రాణాలను రక్షించే విధమేది?" అంటూ భగవదనుగ్రహం లేనిదే తాము నిలువలేమంటున్నారు ఆళ్వారునాయిక.

4. పావియేన్ మనత్తేనిన్ఱీరుమాలో। వాడైతణ్ వాడైవెవ్వాడై ఆలో।
మేవుతణ్ మదియమ్ వెమ్ మదియమాలో। మెన్ మలర్ పళ్ళి వెమ్ పళ్ళి ఆలో।
తూవి అమ్ పుళ్ళుడై తెయ్‌వవణ్డు। తుదెన్ద ఎమ్ పెణ్మై అమ్ పూవిదాలో।
ఆవియిన్ వరమల్లవైగళాలో। యాముడైనెఞ్జముమ్ తుణైయన్ఱాలో॥3872

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం











# 9-9-5

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



5. యాముడై నెఞ్జముమ్ తుణై యన్ఱాలో। ఆపుగుమాలై యుమాకిన్ఱాలో।
యాముడై యాయన్తన్ మనమ్ కల్లాలో। అవనుడై తీఙ్గుழల్ ఈరుమాలో।
యాముడై తుణైయెన్నుమ్ తోழி మారుమ్। ఎమ్మిల్మున్ అవనుక్కుమాయ్ వరాలో।
యాముడై యారుయిర్ కాక్కు మాఱెన్। అవనుడై అరుళ్ పెఱుమ్బో దరిదే॥ 3873

## THIRUVAIMOZHI 9-9
## MALLIKAI





**9-9-6**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

6. అవనుడై అరుళ్ పెఱుమ్బోదరిదాల్। అవ్వరుళల్లన అరుళుమల్ల।
అవనరుళ్ పెఱుమళ వావినిల్లాదు। అడుపగల్ మాలైయుమ్ నెఞ్జమ్ కాణేన్।
శివనొడు పిరమన్ వణ్ తిరుమడన్దై। శేర్ తిరు ఆగమెమ్మావి ఈరుమ్।
❶ ఎవమినిప్పుగుమిడమెవమ్ శెయ్‌గేనో। అరుక్కైన్ శొల్లుగేన్ అన్నైమీర్ గాళ్॥ 3874

పరమాత్మను విడచి నాయిక పడుతున్న వేదనకు తోడు.. మిగిలినవన్నీ ఒక ఎత్తు,అది ఒక్కటే ఒక ఎత్తు వలె బాధిస్తుంది!

తి.మొ.(9-9-6)పాశురంలో "ఓ తల్లులారా! అయ్యో! ఆ శ్రీకృష్ణపరమాత్మ కృపను పొందడమేమో దుర్లభమయింది! వాని అనుగ్రహం తప్ప మిగిలినవి (మీ మాటలు కూడా) నన్ను నిలబెట్టేవి కావు! వాని అనుగ్రహం పొందేవరకు నా ప్రాణమేమో నిలువదు! పగటిని చీలుస్తున్న సంధ్యాకాలాన్ని కూడా నా మనసు చూడలేకపోతున్నది! శ్రీమహాలక్ష్మితో పాటు శివుడు, బ్రహ్మ కూడా చేరి ఉన్న ఆ దివ్యతిరుమేని నా ప్రాణాలను చీల్చేస్తున్నది! ఇకపై నాకు రక్షకమేది? ఏమి చెయ్యాలి? ఎవరికి చెప్పుకోవాలి?" అంటూ నిత్యానపాయిని అయిన శ్రీదేవితో సమానంగా బ్రహ్మరుద్రులకు కూడా తన తిరుమేనిపై స్థానమిచ్చిన స్వామి సౌశీల్యగుణం గుర్తుకు వచ్చి, తమను మాత్రం కనికరించడం లేదంటూ వాపోతున్నారు పరాఙ్ముఖ నాయిక.
తి.మొ.(9-9-7)పాశురంలో "ఓ తల్లులారా! ఈ క్రూరమైన చల్లని ఉత్తరపు గాలిని నా ఆత్మ తట్టుకోలేక పోతున్నది! నీలమేఘశ్యాముడైన మన కృష్ణయ్య వంచనతో అపహరింపబడినట్టి నా సాటిలేని మనసు వాని వద్దకే చేరిపోయింది! పరిమళమైన అగరు ధూమము, వీణానాదము, పంచమస్వరము, చల్లనిది మంచి వర్ణము కలిగినది అయిన చందనముతో కలిసి యుద్ధానికి సిద్ధమైన చల్లని ఉత్తరపు గాలి... మల్లెల యొక్క తాజా పరిమళాన్ని పోగుచేసి, మోసుకొచ్చి మరీ విసురుతున్నదే! అయ్యో! నా బాధను ఎవరికి చెప్పేది! ఏమని చెప్పేది?!" అంటూ పిల్లగాలి మొదలైనవన్నీ గుంపుగా వచ్చి మరీ తమను బాధిస్తున్నాయంటూ పరితపిస్తున్నారు నాయిక.






**9-9-7**




# 4-11-2023

# PASURAM 6, 7, 8

తి.మొ.(9-9-8)పాశురంలో "తాజా పరిమళాలను మోసుకొచ్చి విసురుతూ ఈ మందమారుతము రెచ్చిపోతున్నది! అయ్యో! సంధ్యాసమయం కూడా అయింది! అలా కలిసి, ఇలా ఎడబాసిన మన కృష్ణయ్య యొక్క వంచన ఆ శ్రీకృష్ణస్వామి కంటే కూడా క్రూరమైనది! ఆపై.. తేనెలూరే సువాసనాభరితమైన ఒత్తైన మల్లెమాల మరియు మంచి రంగున్న చందనము! అంతకు మించి క్రూరమైనది... పంచమస్వరమందు ఉంచి అలా కలవాలని అనుగ్రహపాత్రులైన గోపికల కొరకై ఊదుతున్న ఆ మధురమైన (క్రూరమైన) వేణునాదము... ఇక నేను బ్రతుకలేను!" అంటూ ఒకదానికంటే ఒకటి తమనెంతగా హింసిస్తున్నాయో చెప్తున్నారు ఆళ్వారు నాయిక.

7. ఆరుక్కైన్ శొల్లుగేనన్నైమీర్ గాళ్। ఆరుయిరళవన్ఱు ఇక్కూర్ తణ్ వాడై।
కారొక్కుమేని నమ్‌కణ్ణన్ కళ్వమ్। కవర్న్ద అత్తనినెఞ్జమ్ అవన్గణ్‌హదే।
శీరుర్ర అకిల్ పుకై యాృనరమ్బు। పఞ్జమమ్ తణ్ పశుమ్ శాన్దణైన్దు।
పోరుర్ర వాడైతణ్ మల్లిగైప్పూ। ప్పుదుమణముగన్దు కొణ్డెఱియుమాలో॥ 3875








**9-9-8**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



8. పుదుమణముగన్దుకొణ్డెఱియుమాలో। పాఙ్గిళవాడై పున్‌శెక్కరాలో।
అదుమణన్దు అకన్ఱ నమ్‌కణ్ణన్ కళ్వమ్। కణ్ణనిర్ కొడిదిని అదనిలుమ్బర్।
మదు మణ మల్లిగై మన్దకోవై। వణ్ పశుమ్ శాన్దినిల్ పఞ్జమమ్ వైత్తు।
అదుమణన్దిన్న రుళాయ్‌చ్చియర్ క్కే। ఊదుమత్తీఙ్గుఴలుక్కే ఉయ్యేన్ నాన్॥ 3876

**THIRUVAIMOZHI 9-9**
**MALLIKAI**


## PASURAM 9, 10, 11

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**




**9-9-9**

9. ఊతుమత్తీఙ్గుళ్త్తే ఉయ్యేన్ నాన్। అదు మొళ్ళైదై యిడై తన్ శెయ్కోల॥
తూదుశెయ్ కణ్గళ్ కొణ్డొన్తు పేశి। తూ మొళ్ళై ఇశైగళ్కొణ్డొన్తునోక్కి।
పేదుఅుముగమ్ శెయ్దునొన్దునొన్దు। పేదై నెఞ్జఅవఅ ప్పాడుమ్ పాట్టై।
ఆదుమొన్తఅిగిలమ్మవమ్మ। మాలైయుమ్ వన్దదు మాయన్ వారాన్॥ 3877

మురళీకృష్ణుడు వేణుగానం చేస్తూ మధ్యలో ఏమి చేస్తున్నాడు!? అసలు వేణుగానం ఎందుకు చేస్తున్నాడు?!

తి.మొ.(9-9-9)పాశురంలో "మధ్యమధ్యలో రసోక్తులను చెప్తూ ఊదుతున్న ఆ మధురమైన వేణునాదాన్ని నేనిక సహించలేను, తనను తానే అలంకరించుకుని రాయబారం చేసే తన తిరునేత్రములతో ఒక మాట చెప్పి, శ్రీసూక్తులతో కూడిన రాగాలతో మరో అభిప్రాయాన్ని చూపించి, తన తిరుముఖమండల మందే గోపికల బాధను వ్యక్తపరచి, తాను కూడా మిక్కిలి బాధపడి, అమాయక గోపికల మనసులో కలిగిన ప్రణయరోషం నశించేలా పాడుతున్న పాటను గురించి ఏవిధముగాను ఎరుగలేము, హమ్మమ్మా! సంధ్యాకాలం కూడా వచ్చేస్తున్నది, మాయావి మాత్రం రావడం లేదు" అంటూ వాపోతున్నారు పరాఙ్ముఖ నాయిక.
తి.మొ.(9-9-10)పాశురంలో "సంధ్యాకాలం కూడా వచ్చేసింది, మాయావి మాత్రం రాలేదు; గొప్ప గంటలు మ్రోగునట్లు బలమైన వృషభాలచే సంశ్లేషించ బడిన అందమైన విలక్షణమైన ఆవులు సంచరిస్తున్నాయి; వేణువులు కూడా క్రూరంగా ధ్వనిస్తున్నాయి; తెల్లని కాంతులు విరజిల్లే ముల్లపుష్పాలలో, నల్ల కలువలలో, మల్లెలలో మునిగి తుమ్మెదలు శబ్దిస్తున్నాయి; సముద్రం కూడా మిన్నంటేలా ముక్తకంఠంతో ఘోషిస్తున్నది; ఈ స్థితిలో ఆ కృష్ణయ్యను విడిచి, ఏమి మాటలు చెప్పి జీవిస్తాను?!" అంటూ పరితపిస్తున్నారు ఆళ్వారు నాయిక.




**9-9-10**



# 4-11-2023







10. మాలైయుమ్ వన్దదు మాయన్ వారాన్। మామణి పులమ్బ వల్ ఏఅణైన్త॥
కోలనల్ నాగుగళుగళమాలో। కొడియన కుళ్ళల్ గళుమ్ కుళ్ళఅమాలో।
❷వాళొళి వళర్ ముల్లైక్కరుముగైగళ్। మల్లిగై అలమ్బి వణ్డాలుమాలో।
వేలైయుమ్ విశుమ్బిల్ విణ్డలఅు మాలో। ఎన్ శొల్లి ఉయ్ వన్ ఇఙ్గవనైవిట్టే॥ 3878

తి.మొ.(9-9-11)పాశురంలో "శ్రీకృష్ణపరమాత్మను విడిచి ప్రాణాలను నిలుపుకోలేనివారు, అందమైన ఆభరణాలు కల గోపికలు సంధ్యాకాలపు కలహాన్ని గురించి చెప్పిన విధమును... ఆ స్వామిని విశ్లేషించిన దుఃఖంతో, అందమైన తిరుకాపురికి స్వామియైన మాఱన్ అనే తిరునామము కల శ్రీమత్ శఠకోపమునులు... (ప్రళయ సమయ మందు)భూమిని ఆరగించి, (ప్రళయానంతరం) బయల్పరచిన సర్వేశ్వరుని విషయమై సాయించిన వేయి పాశురాలలో ఈ పది పాశురాలు అధ్యయనం చేసి, ఓ భక్తులారా! భూలోకమందు గుంపుగా ఉండి ఘోషించి, ఇందులో చెప్పబడిన ఆ శ్రియఃపతిని చక్కగా ఆశ్రయించి ఉజ్జీవించండి" అంటూ ఈ తి.మొ.ని సేవించిన భాగవతులు సుఖంగా స్వామిని పొందుతారని ఫలశ్రుతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం





**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**



**9-9-11**


*11. అవనై విట్టగన్తుయిరాఱ్ఱగిల్లా। అణియిళ్లై ఆయ్చ్చియర్ మాలైప్పూశల్।
అవనైవిట్టగల్వతఱ్కే యిరఙ్గి। అణి కురుకూర్ చ్చడకోపన్ మాఱన్।
అవని ఉణ్డుమిళ్ల్దవన్మేలురైత్త। ❸ఆయిరత్తుళ్ ళివైపత్తుజ్ఞాణ్డు।
అవనియుళలఱ్ఱినిన్తుయ్ మిన్ తొణ్డీర్। అచ్చొన్నమాలై నణ్ణితొళ్ళుదే॥ 3879



యతిరాజనాథవల్లి గోష్ఠి
9-10
మాలైనణ్ణి
9-10
మాలైనణ్ణి



**THIRUVAIMOZHI 9-10**
**MALAINANNI**






# దాసోహం



తాత్పర్యం
అనుగ్రహించిన పద్మజ
గారికి దాసోహం



అడియేన్ నంబూరు
శిరీష రామానుజ
దాసి గుంటూరు



కళ్వాన్ కొల్లిల్ పిరాట్టి
స్వామిపెరియాళ్వార్లు

పరాఙ్కుశ నాయిక
స్వామినమ్మాళ్వార్లు







కళ్వాన్ కొల్లిల్ పిరాట్టి
పరకాల నాయిక
స్వామి తిరుమఙ్గై ఆళ్వార్లు

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

**THIRUVAIMOZHI 9-10 MALAINANNI**

**AVATHARIKA 7-11-2023**






**9-10**

**MALAINANNI**

**AVATHARIKA**





**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

ప్రపత్తి(శరణాగతి) అంటే ఏమిటి?ఎందుకు చెయ్యాలి? వరాహ చరమ శ్లోకం ఏమి చెప్తుంది?అర్జునుడంతటి ఇంద్రియనిగ్రహం కలవాడు కూడా మనసు చంచలం అన్నాడు!

ఇక సామాన్యుల సంగతేంటి?!

తి.మొ.(9-10) మాలైనణ్ణి అవతారిక: " స్వామి నమ్మాళ్వార్లు శ్రియఃపతి విశ్లేషాన్ని సహించలేక దుఃఖిస్తుంటే ఆ స్వామి వచ్చి, త్వరలోనే ఆళ్వార్లకు శరీర అవసాన అనంతరం మోక్షాన్ని అనుగ్రహిస్తానని తెలుపగా, సంతుష్టులైన ఆళ్వార్లు... తిరుక్కణ్ణపురంలో వేంచేసి ఉన్న శౌరిరాజ పెరుమాళ్ళను భక్తితో ఆశ్రయించమని, కాని పక్షంలో ప్రపత్తి చేయమనీ, అదీ కాకపోతే కనీసం ఈ పది పాశురాలు అనుసంధించి అయినా ఉజ్జీవించండి అని సంసారి చేతనులకు ఈ తి.మొ.లో ఉపదేశం చేస్తున్నారు"



**కళ్వన్ కొల్లిల్ పిరాట్టి స్వామిపెరియాళ్వార్లు**

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

**పరాఙ్కుశ నాయిక స్వామినమ్మాళ్వార్లు**





**కళ్వన్ కొల్లిల్ పిరాట్టి**

**పరకాల నాయిక**

**స్వామి తిరుమఙ్గై ఆళ్వార్లు**



**PICS CREDIT ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 9-10**
**MALAINANNI**



# PASURAM 1,2,3



9-10-1

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



*1. మాలై నణ్ణి। తొ్ట్రొడెత్రొమినో వినైకెడ।
కాలైమాలై। కమలమలరిట్టునీర్।
వేలై మోదుమ్మదిల్ శూ్ర్। తిరుక్క్ణ్ణపురత్తు।
ఆలిన్మేలాలమర్ న్దాన్। అడియిణైగళే॥



9-10-2

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

**8-11-2023**

**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

2. కళ్ళ విజాం* మలరిట్టు । నీర్ ఇరైంజా మిన్ ।
నళ్ళి శేరుం వయల్ శూజ్* । కిడంగిన్ పురై ॥
వెళ్ళి ఏయంద మదిళ్ శూజ్* । తిరుక్కణ్ణ పురం ।
ఉళ్ళి నాళుం తొజు* దెజు*మినో । తొండరే ॥



9-10-3

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

3. తొణ్డర్ నున్దమ్। తుయర్ పోగనీరేకమాయ్।
విణ్డు వాడామలరిట్టు। నీరిఱై ఞ్జమిన్।
వణ్డు పాడుమ్ పొ్రిల్ శూ్ర్। తిరుక్క్ణ్ణపురత్తు
అణ్ణవాణన్। అమరర్। పెరుమానైయే॥

THIRUVAIMOZHI 9-10
MALAINANNI




# PASURAM 4,5

# 10-11-2023

9-10-4






4. మానైనోక్కి। మడప్పిన్నైతన్ కేళ్వనై।
తేనై వాడామలరిట్టు। నీరిఱైఞ్జుమిన్।
వానై ఉన్దుమదిళ్ శూழ్। తిరుక్కణ్ణపురమ్।
తాన్ నయన్ద పెరుమాన్। శరణాగుమే॥

# తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం








9-10-5

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

*5. శరణమాగుం। తనతాళడైన్దార్కెల్లాం।
మరణమానాల్। వైకున్దం కొడుక్కుమ్బిరాన్।
అరణమైన్దమదిళ్ శూழ్। తిరుక్కణ్ణపుర
తరణియాళన్। తనదన్బర్కు। అన్బాగుమే॥

THIRUVAIMOZHI 9-10
MALAINANNI




# PASURAM 6,7

# 10- 11-2023

6. అన్బనాగుం। తనతాళ దైన్దార్క్కెల్లామ్।
శెమ్బొన్నాగత్తు అవుణనుడల్ కీణ్డవన్।
నన్బొనేయ్‌న్ద మదిళ్శూழ்। తిరుక్కణ్ణపురత్తు
అన్బన్। నాళుం తనమెయ్యర్క్కు। మెయ్యనే॥

## తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం


తి.మొ.(9-10-6)పాశురంలో 'తన శ్రీపాద పద్మములను ఆశ్రయించిన వారందరినీ ప్రేమించేవాడు, ఎర్రని బంగారము వంటి శరీరం కల హిరణ్యాసురుని శరీరాన్ని చీల్చినవాడు, మేలిమి బంగారంతో నిర్మించిన ప్రాకార పరివేష్టితమైన తిరుక్కణ్ణపురము నందు ఆదరంతో వేంచేసిన ఆ పరమాత్మ.. తనయందు విశ్వాసం కల అనన్య ప్రయోజనులకు నిత్యమూ తాను విశ్వసనీయుడై(సులభుడై) ఉండును' అంటూ ప్రబోధిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(9-10-7)పాశురంలో 'ఆదరంతో ఆశ్రయించే వారందరికీ (అనన్యప్రయోజనులకు) యదార్థమై (సులభుడై) ఉంటూ, బయట కోరికలతో ఆశ్రయించే వారందరికీ (ప్రయోజనాంతరపరులకు వారు కోరిన కోరికలు తీరుస్తానే) అసత్యమై (దుర్లభుడై) ఉంటాడు; పొలములలో చేపలు ఎగురుతున్న (నీటి సమృద్ధి కల) తిరుక్కణ్ణపురమున వేంచేసిన సకలవిధ బంధువైన ఆ శ్రియఃపతిని హృదయమందుంచిన వారికి సులభుడై ఉంటాడు' అంటూ అనన్యప్రయోజనులై ఆ శ్రియఃపతిని ఆశ్రయించమని ఉద్బోధిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.





9-10-7




7. మెయ్యనాగుం। విరుమ్బిత్తొழுవార్క్కెల్లామ్।
పొయ్యనాగుం। పురమే తొழு వార్క్కెల్లామ్।
శెయ్యిల్ వాళై ఉగళుం। తిరుక్కణ్ణపురత్తు
ఐయ్యన్। అగత్తణైప్పార్కట్కు। అణియనే॥

**THIRUVAIMOZHI 9-10**
**MALAINANNI**

# PASURAM 8,9

# 17-11-2023

9-10-8



8. అణియనాగుం। తనతాలడైన్దార్కెల్లామ్।
పిణియుం శారాప్పిఱవికెడుత్తాళుమ్।
మణిపొనేయ్న్దమదిల్సూళ్। తిరుక్కణ్ణపురమ్
పణిమిన్। నాళుం। పరమేట్టితన్ పాదమే॥



9-10-9

9. పాదమ్‌నాళుమ్। పణియ త్తణియుమ్ పిణి।
ఏదమ్ శారా। ఎనక్కేలిని ఎన్ కుఱై।
వేదనావర్ విరుమ్బుం। తిరుక్కణ్ణపురత్తు
ఆదియానై। అడైన్దార్కు। అల్లలిల్లైయే॥

ఇక్కడ ఉంటే "అమ్మఒడి"లో ఉన్నట్లే! అంత సురక్షితమ్!!ఈ పేరు చెప్తే చాలు, సమస్త దుఃఖాలు పోతాయి!!!

తి.మొ.(9-10-8)పాశురంలో "మణులతో, బంగారముతో నిర్మితమైన ప్రాకార పరివేష్టితమైన తిరుక్కణ్ణపురమందున్న పరాత్పరుని తిరువడిగళ్ళను ప్రతిదినము ఆశ్రయించండి,.. తన శ్రీపాదపద్మములను ఆశ్రయించిన వారందరికీ సులభుడై ఉంటాడు, వ్యాధులు(దుఃఖములు) నశించే విధంగా జన్మమును(సంసారమును) పోగొట్టి రక్షిస్తాడు" అని ఉపదేశిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
తి.మొ.(9-10-9)పాశురంలో "వేదములను వల్లించే వైష్ణవులు ఆదరించే తిరుక్కణ్ణపురమందున్న (జగత్) కారణభూతుడైన స్వామిని ఆశ్రయించిన వారికి దుఃఖము లేదు; ఆ సర్వేశ్వరుని తిరువడిగళ్ళను ప్రతిదినము ఆశ్రయిస్తే అనాదియైన పాపములు నశిస్తాయి, రాబోయే పాపాలు (ఆగామి) రావు, ఇకపై నాకే కొరతా లేదు" అంటూ తాము ఎవరి ఉపదేశం పొందకుండానే ఆ శ్రియఃపతిని ఆశ్రయించి, సుఖించే భాగ్యాన్ని పొందినందుకు తృప్తులవుతున్నారు ఆళ్వార్లు.

**తాత్పర్యం**
**అనుగ్రహించిన పద్మజ**
**గారికి దాసోహం**




**ADIYEN NAMBURU SIRISHA**
**RAMANUJA DASI GUNTUR**

**THIRUVAIMOZHI 9-10**
**MALAINANNI**






9-10-10



## 17-11-2023

## PASURAM 10,11

10. ఇల్లై అల్లల్। ఎనక్కేలిని ఎన్ కుఱై।
అల్లిమాదర్। అమరుమ్ తిరుమార్ పినన్।
కల్లిలేయ్న్దమదిళ్శూళ్। తిరుక్కణ్ణపురమ్
శొల। నాళుం తుయర్। పాడుశారావే॥





**తాత్పర్యం అనుగ్రహించిన పద్మజ గారికి దాసోహం**

**పాపాలు దుఃఖాలు**

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



**9-10-11**

*11. పాడుశారా। విసై పర్రఅ వేణ్డువీర్।
మాడనీడు। కురుకూర్ చ్చడకోపన్। శొల్
పాడలానతమిళ్। ఆయిరత్తు ళిప్పత్తుమ్।
పాడి ఆడి। ప్పణిమినవన్ తాళ్ కళైయే॥

తి.మొ.(9-10-10)పాశురంలో "కమలవాసిని అయిన పిరాట్టి నిత్యవాసం చేసే దివ్యమైన వక్షస్థలము కల మాధవుడు వేంచేసినట్టి... రాతినిర్మితమైన ప్రాకారాలతో చుట్టబడిన తిరుక్కణ్ణపురమును అనుసంధిస్తే, నిత్యము దుఃఖాలు ప్రక్కకు కూడా రావు, నాకు దుఃఖము లేదు, ఇక లోటేమున్నది!" అంటూ భక్తి, ప్రపత్తి చేయలేని యెడల కనీసం తిరుక్కణ్ణపురము అని ఒక్క మాట పలికినా సమస్త దుఃఖాలు పోతాయని తమ స్థితిని ఉదహరించి హితము చెప్తున్నారు ఆళ్వార్లు.

తి.మొ.(9-10-11)పాశురంలో "పాపాలు (దుఃఖములు) ప్రక్కకు చేరకుండా, సమూలంగా నశించాలంటే... ఎత్తైన మేడలు కల తిరుకురుకాపురికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు సాయించిన గానరూపమైన ద్రవిడ వేయిపాశురాలలో ఈ పది పాశురాలను ప్రీతితో పాడి, ఆడి, ఆ శ్రియఃపతి శ్రీచరణములను ఆశ్రయించండి" అంటూ ఉపదేశిస్తూ ఈ తిరువాయ్మొళిని మరియు ఈ పత్తు(శతకము)ను ముగించారు ప్రపన్నజన కూటస్థులైన స్వామి నమ్మాళ్వార్లు.



**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**